FLASH INDIA NEWS

www.flashindianews.com

# ఫ్లాష్ ఇండియా

తెలుగు దినపత్రిక

FLASH INDIA TELUGU DAILY

RNI NO. APTEL/2010/33229

TELANGANA RISING 2047

సంపుటి : 17 | సంచిక :04 | ఆదివారం 25.01.2026 | ఎడిటర్ :కొమరాజు శ్రీనివాసులు | పేజీలు :08 | వెల : రూ 2/-

## ప్లాన్ ప్రకారమే సింగరేణిపై

# తప్పుడు రాతలు

### సింగరేణి బొగ్గు బావులపై ఏ గద్దనూ వాలనివ్వ..

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) పై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. ఈ సంస్థపై వచ్చిన వివిధ కథనాలు ఆయన దుష్ప్రచారంగా కొట్టిపడేశారు.. తెలంగాణ ఆస్తులపై గద్దల చూపు పడిందని, అయితే తాను ఉండగా వాటిపై ఈగ కూడా వాలనివ్వనని అన్నారు.

### చేసేదంతా మీ వాళ్లే.. మాపై లేఖలా హరీశ్..!

### 'సింగరేణి' అటానమస్ సంస్థ అని గుర్తిస్తే బెటర్..


### బొగ్గు గనుల స్కాంపై సీబీఐ ఎంక్వైరీ చేయాలి

- తెలంగాణ ఆస్తులపై గద్దలు
- ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా దుష్ప్రచారం
- 62 వేల మంది కార్మికుల జీవితాలపై ప్రభావం
- దోపిడీదారుల ప్రయోజనాల కోసమే రాబందుల రాతలు
- తాను ఉండగా సింగరేణిపై ఈగ కూడా వాలనివ్వను
- బొగ్గు గనుల స్కాంపై సీబీఐ ఎంక్వైరీ చేయాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి రిక్వెస్ట్
- సింగరేణిపై విష ప్రచారం
- ప్లాన్ ప్రకారమే సంస్థపై తప్పుడు రాతలు
- దోపిడీదారుల ప్రయోజనాల కోసమే కట్టుకథలని వ్యాఖ్య
- తెలంగాణ కు ఆత్మ సింగరేణి..
- గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు

05

ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ.. కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారు



## ప్రత్యేక స్టార్టప్‌లకు

# కేంద్రంగానే 'టీ హబ్'

### స్టార్టప్ కేంద్రంగా టీ హబ్..
### అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

- టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ ఆదేశం
- టీ హబ్ ను ప్రత్యేక స్టార్టప్ ల కేంద్రంగానే గుర్తించాలని చెప్పారు
- ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా
- స్టార్టప్‌లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన టీ హబ్

05

టీ హబ్లో సర్కార్ ఆఫీసులొద్దు
అలాంటి ఆలోచనలు విరమించుకోవాలి

## అభాసుపాలవుతున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం..


### కేసీఆర్ కుటుంబంతో వచ్చి ప్రమాణం చేయాలె

ఫోన్ ట్యాపింగ్ పై బీఆర్ఎస్ చీఫ్ కు కేంద్ర మంత్రి బండి సవాల్

నా ఫోన్ కూడా టెర్రరిస్ట్ పేరుతో ట్యాపింగ్ చేశారు

- సిట్ ఆఫీసర్లు మంచోళ్లు.. వాళ్లకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలె
- కేటీఆర్కు కారు రేస్, ఫోన్ ట్యాపింగ్ లొట్టపీస్ కేసులైనయ్
- మావోయిస్టుల జాబితాలో హీరోయిన్ల పేర్లు చేర్పించ్రు
- ఇప్పుడు కేటీఆర్ పెద్ద సంసారి లెక్క మాట్లాడుతున్నరు
- మీడియాతో చిట్ చాట్ చేసిన కేంద్ర మంత్రి
- ఫోన్ ట్యాపింగ్ చేయలేదనేందుకు కేటీఆర్కు సిగ్గుండాలి

03





## నాంపల్లిలో అగ్ని ప్రమాదం..

- హైదరాబాద్: నాంపల్లిలో అగ్నిప్రమాదం
- ఫర్నీచర్ షాపులో చెలరేగిన మంటలు
- నాలుగు అంతస్తులకు వ్యాపించిన మంటలు
- భవనంలో ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం

06

## కేసీఆర్‌తో కేటీఆర్

# సమావేశం..

### ఏం చేద్దాం.. ఎలా ఎదుర్కొందాం?

- ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై గులాబీ బాస్ ఆరా
- కేసీఆర్తో కేటీఆర్, హరీశ్ భేటీ కేసు విషయంలో చట్టపర అంశాలపై సమాలోచనలు
- మున్సిపల్ ఎన్నికలపైనా సుదీర్ఘ చర్చ
- అందరు కలసికట్టుగా పనిచేయాలని అధినేత దిశ నిర్దేశం

03



భారత ఎన్నికల సంఘం

भारत निर्वाचन आयोग Election Commission of India

16వ జాతీయ ఓటర్ల దినోత్సవం-2026 "వేడుకలు"

తేది: 25 జనవరి 2026

రవీంద్ర భారతి, హైదరాబాద్
ఉ॥ 11:00 గంటల నుండి

Citizen at the Heart of Indian Democracy
My India My Vote
मैं भारत हूँ

ముఖ్య అతిథి
శ్రీ జిష్ణు దేవ్ వర్మ
గౌ॥ గవర్నర్, తెలంగాణ

గౌరవ అతిథి
శ్రీమతి ఐ. రాణి కుముదిని ఐ.ఎ.ఎస్, (Retd.)
రాష్ట్ర ఎన్నికల కమీషనర్, తెలంగాణ

ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఓటరు ప్రతిజ్ఞతో భాగస్వాములవ్వండి

వేడుకలు
దేశ వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో

QR కోడ్ స్కాన్ చేసి ఓటరు ప్రతిజ్ఞ చేయండి

ఈ QR కోడ్ స్కాన్ చేయడం ద్వారా మరియు #VoteForSureని మీ సోషల్ మీడియా హ్యాండిల్స్ లో షేర్‌చేయడం ద్వారా భాగస్వాములవ్వండి.

చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు
V.O.T.E
అప్రమత్తత-పరిశీలన-నిజాయితీగల-ఓటరు

"నా భారతదేశం, నా ఓటు"
భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు

ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ

Follow us on: CEOTelangana CEO_Telangana CEOTelangana ChiefElectoralOfficerTelangana
For Details: Voters.eci.gov.in / or Call 1950 or Download Voter Helpline App

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

## పీఎఫ్, ఇన్సూరెన్స్ క్లెయిమ్స్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**ఢిల్లీ:** పీఎఫ్, ఇన్సూరెన్స్ క్లెయిమ్స్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. చనిపోయిన వ్యక్తికి సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ , ఇన్సూరెన్స్, ఇతర బ్యాంకు బకాయిలను పొందేందుకు నామినీలు ఇకపై కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ పరేష్ చంద్ర మండల్' కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. ఈ పిటిషన్ పై పూర్తి వాదనలు విన్న తర్వాత.. నామినీ వివరాలు స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు కచ్చితంగా "సక్సెషన్ సర్టిఫికెట్ " సమర్పించాలని ఒత్తిడి చేయకూడదని కోర్టు ఆదేశించింది.నామినేషన్ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమే కుటుంబానికి ఆర్థిక సహాయం త్వరగా అందేలా చూడటమని, కోర్టు సర్టిఫికేట్లు (వారసత్వ ధృవీకరణ పత్రం) అడగడం వల్ల ఆ ఉద్దేశమే దెబ్బతింటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే, నామినీకి డబ్బులు అందినంత మాత్రాన వారే పూర్తి యజమాని కారని, ఇతర చట్టబద్ధమైన వారసులు ఎవరైనా ఉంటే వారు తమ వాటా కోసం నామినీపై సివిల్ కోర్టులో క్లెయిమ్ చేసుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ బాధ్యత కేవలం నామినీకి నిధులు విడుదల చేయడమేనని, ఆ తర్వాత వారసత్వ వివాదాలు ఉంటే అవి సివిల్ చట్టాల ప్రకారం తేల్చుకోవాలని సుప్రీంకోర్టు వివరించింది.

**ముఖ్యమైన వివరాలు..**

ఈ తీర్పుతో నామినీ పేరు ఉంటే బ్యాంకులు.. ఇన్సూరెన్స్ కంపెనీలు సక్సెషన్ సర్టిఫికెట్ అడగలేవు.

కోర్టు నిర్ణయంతో మరణించిన వారి ఆశ్రితులకు డబ్బులు త్వరగా అందుతాయి.

డబ్బులు నామినీకి అందకపోయినా, చట్టబద్ధమైన వారసులకు వాటి పై హక్కు ఉంటుంది.

# మావోయిస్టులకు ఆశ్రయం ఇచ్చినట్టు ఆరోపణలు..

**నాగర్‌కర్నూల్,ఫ్లాష్ ఇండియా:** తెలంగాణ రాష్ట్రం అమ్రాబాద్ ప్రాంతంలో ఇవాళ (శనివారం) పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. మావోయిస్టు సభ్యులకు ఆశ్రయం ఇచ్చినట్టు ఆరోపణల నేపథ్యంలో ప్రజా సంఘాల నాయకుల ఇళ్లలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో అద్ల అంబయ్య, జక్క బాలయ్య నివాసాల్లో తనిఖీలు చేశారు.ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మావోయిస్టులకు షెల్టర్ ఇచ్చినట్టు పోలీసులకు నిఘా సమాచారం అందిన నేపథ్యంలో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో DKSZC సెక్రటరీ సల్మాన్, ఆయన భార్య సుకుమ సహా మొత్తం ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు ఇంకా అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది.కాగా, ఈ సోదాల సమయంలో పోలీసులు కొన్ని డాక్యుమెంట్లు, మొబైల్ ఫోన్లు, సామాజిక సంఘాల సంబంధిత మెటీరియల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న వారిని విచారిస్తున్నారు. మావోయిస్టు కనెక్షన్లు, ఆర్థిక సహాయం, లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి అంశాలపై పోలీసులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది.అమ్రాబాద్ ప్రాంతం తెలంగాణలో మావోయిస్టు ప్రభావం ఉన్న ఏరియాల్లో ఒకటిగా పోలీసులు భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇక్కడ పోలీసులు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉన్నాయి. ఈ దాడులు మావోయిస్టు నెట్‌వర్క్‌ను బలహీనపరచడానికి, సపోర్టర్లను గుర్తించడంలో భాగమేనని పోలీస్ అధికారులు అంటున్నారు. ఇవి సమీప భవిష్యత్ లోనూ కొనసాగుతాయని పోలీసులు చెబుతున్నారు. అయితే, ప్రజా సంఘాల నేతల్ని అదుపులోకి తీసుకున్నా.. వారి బంధువులు, సహచరులు ఇది రాజకీయ హింస, ప్రజా ఉద్యమాలపై దాడి అని ఆరోపిస్తున్నారు.

# వార్నింగ్‌లకు భయపడను, వాస్తవాలు దాచను..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ రోజుకో మలుపు తిరుగుతుంది. ఇప్పటికే ఈ కేసులో బీఆర్ఎస్ కీలక నేతలను సిట్ అధికారులు విచారించారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నగర సీపీ సజ్జనార్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ భవన్ వేదికగా ఆయన మాట్లాడుతూ.. ఒక పోలీస్ అధికారిగా ఫోన్ ట్యాపింగ్ విషయం తనకు తెలుసని.. అత్యంత గోప్యంగా ఉంచాల్సిన ఈ అంశాన్ని.. రేవంత్‌రెడ్డి బజారున పడేశారన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించేందుకు అక్రమ సిట్‌ను ఏర్పాటు చేశారని, నగర సీపీ సజ్జనార్ సిట్ అధికారిగా ఉన్నారని.. ఆయనపై ఏడు కేసులు ఉన్నాయని.. ఆయనకు సిట్ చీఫ్‌గా ఉండే అర్హత లేదని ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై స్పందించిన సీపీ సజ్జనార్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై ఫైర్ అయ్యారు. అలాగే తనపై ఏడు కేసులు ఉన్నాయని చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని, లేదా క్షమాపణలు చెప్పాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని నోటీసులు జారీ చేశారు.ఈ నోటీసులు జారీపై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. శనివారం అర్ధరాత్రి తన ఇంటికి వచ్చి పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. కేటీఆర్, హరీష్ రావులకు ఈ వ్యవహారంతో సంబంధం లేకున్నా గంటల తరబడి విచారణ పేరిట వేధిస్తున్నారని, దీనిని ప్రశ్నించిన 12 గంటల్లోపే తనకు నోటీసులు రావడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. తాను ఇటువంటి హెచ్చరికలకు భయపడబోనని, తన దగ్గర ఉన్న సమాచారంతోనే ధీటుగా సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు.అలాగే సీపీ సజ్జనార్ పై తాను చేసిన వ్యాఖ్యలను ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా సమర్థించుకున్నారు. 2015లో 'ఓటుకు నోటు' కేసు సమయంలో ఆంధ్రప్రదేశ్ నాయకుల ఫోన్ల ట్యాపింగ్ జరిగిందని, అప్పట్లో ఏపీలో నమోదైన కేసుల్లో నాటి ఇంటెలిజెన్స్ అధికారిగా సజ్జనార్ పాత్రపై చర్చ జరిగిందని ఆయన గుర్తు చేశారు. అటువంటి వ్యక్తి ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు నేతృత్వం వహించడం నైతికంగా సరికాదన్నదే తన అభిప్రాయమని, ఇది రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛ అని పేర్కొన్నారు. అలాగే, కేవలం ప్రభాకర్ రావు వంటి అధికారుల కుటుంబాలను, కింది సాయి సిబ్బందిని వేధించడం అన్యాయమని, నాటి ఉన్నతాధికారులను ఎందుకు వదిలేశారని ఆయన ప్రశ్నించారు.ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతోందని తాను ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని, కానీ బీఆర్ఎస్ నేతలకు మాత్రం ఆఘమేఘాల మీద నోటీసులు ఇస్తున్నారని ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తీవ్రంగా ఆరోపించారు. ఈ వ్యవహారంలో పోలీసు అధికారులు కాంగ్రెస్ రాజకీయ క్రీడలో పావులుగా మారవద్దని ఆయన సూచించారు. ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు వివరాలు గోప్యంగా ఉండాల్సింది పోయి, గాంధీ భవన్ (కాంగ్రెస్ కార్యాలయం)లో లైవ్ కామెంటరీలా చర్చకు రావడం దేనికి సంకేతమని ఆయన నిలదీశారు. ప్రభుత్వం చేస్తున్న అణచివేతకు వ్యతిరేకంగా తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చి చెప్పారు.

# వాట్సాప్ కాల్స్‌పై సిట్ ఫోకస్!

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాజకీయమంతా ఫోన్ ట్యాపింగ్ కేసు చుట్టూ తిరుగుతోంది. సీపీ సజ్జనార్ నేతృత్వంలో రెండో సిట్ ఏర్పాటు తర్వాత విచారణ మరింత ఊపందుకుంది. ఇప్పటి వరకు అధికారులు, చిన్న లీడర్ల చుట్టూ సాగిన దర్యాప్తు ఇప్పుడు బీఆర్ఎస్‌లోని పెద్ద తలకాయల చుట్టూ నడుస్తోంది. మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించిన సిట్ తాజాగా ఈ కేసు దర్యాప్తులో బిగ్ ట్విస్ట్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో కీలక ఆధారాలు సేకరించిన సిట్ అధికారులు.. ఇక వాట్సాప్ కాల్స్ డేటాపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో వాట్సాప్ ద్వారా ఎవరెవరు ఎవరిని సంప్రదించారనే విషయంలో నిఘా పెట్టారనే కోణంలోనూ సిట్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సిట్ అధికారులు ఇంటర్నెట్ ప్రోటోకాల్ డివైజ్ రికార్డ్స్ కోసం ఇంటర్నెట్ ప్రొవైడర్లను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది.

**అంతా ఆయన కనుసన్నల్లోనే..!**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ కారణంగా చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో పాటు పలువురు ఉన్నతాధికారులు నార్మల్ కాల్స్ మాట్లాడేందుకు సంకోచించారనేది బహిరంగ రహస్యమే. తమ ఫోన్లపై నిఘా ఉంచారనే కారణంతో తాము వాట్సాప్, ఫేస్ కాల్, సిగ్నల్ యాప్‌లలో సంభాషించుకోవాల్సి వస్తోందని పలువురు నేతలు బహిరంగంగానే ఆరోపణలు చేశారు. చాలా మంది సాధారణ ఫోన్ కాల్స్‌కు బదులు వాట్సాప్ వంటి యాప్స్ ద్వారా సమాచార మార్పిడి చేసుకుంటున్నారని పసిగట్టి ఆ దిశగా కూడా గత ప్రభుత్వంలోని పాలకులు, అధికారులు నిఘా పెట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 600 నంబర్లకు సంబంధించిన వాట్సాప్ కాల్స్‌పై నిఘా ఉంచారని తెలుస్తోంది. ఇదంతా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే జరిగిందని, దీంతో ప్రభాకర్‌రావు ఎంత మందితో మాట్లాడారు..? వారిలో రాజకీయ నేతలు ఎవరున్నారు..? అనే దానిపై సిట్ ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్‌లో టెన్షన్..!**

ఇప్పటికే హరీశ్‌రావు, కేటీఆర్‌ను విచారించిన సిట్ బృందం అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పి పంపించేశారు. అయితే ఇంతకాలం అధికారులు, చోటా లీడర్ల వరకు పరిమితమైన సిట్ ఇప్పుడు ఏకంగా అగ్రనేతల జోలికి రావడంతో సిట్ తదుపరి టార్గెట్ ఎవరు అనేది బీఆర్ఎస్‌లో టెన్షన్‌గా మారింది. ఒకరి తర్వాత ఒకరిని పిలవడం వారిచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా దర్యాప్తును మరింత స్పీడ్‌తో ముందుకు తీసుకువెళ్తుండడం రాజకీయంగా ఆసక్తిని రేపుతోంది. తాము ఎలాంటి తప్పు చేయకున్నా రాజకీయ కక్షసాధింపులో భాగంగానే తమను టార్గెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే తప్పు చేయకుంటే భయమెందుకని అధికార కాంగ్రెస్ రివర్స్ కౌంటర్లు ఇస్తోంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు పాలిటిక్స్‌లో కేసు దర్యాప్తు ఏ మలుపు తిరుగుతుందో చూడాలి మరి.

# మధుసూదన్ రెడ్డిపై అక్రమాస్తుల కేసు



**రంగారెడ్డి జిల్లా, ఫ్లాష్ ఇండియా :** సంయుక్త సబ్ రిజిస్ట్రార్ (ఎస్ఆర్ఓ-1)గా పనిచేస్తూ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నటువంటి కందాడి మధుసూదన్ రెడ్డిపై అక్రమాస్తుల (డీఏ) కేసు నమోదు చేసిన తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు. వారియొక్క నివాస గృహముతో పాటుగా వారి బంధువులు, స్నేహితులు మరియు ఇతర అనుచరులకు సంబంధించిన మరో ఏడు స్థలాల్లో సోదాలు నిర్వహించి ఈ క్రింది స్థిర, చరాస్తులను గుర్తించినారు.ఈసీఐఎల్ ప్రాంతంలో 300 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఒక మూడంతస్తుల భవనం; ఇబ్రహీంపట్నం మండలంలో ఒక బహిరంగ ప్లాటు మరియు ఒక ఎకరం వాణిజ్య భూమి; పరిగి మండలంలో 27 ఎకరాల వ్యవసాయ భూమి మరియు ఈత కొలను కలిగి ఉన్న ఒక ఫామ్‌హౌస్; 1.2 కిలోల బంగారు ఆభరణాలు; నాలుగు చక్రాల వాహనాలు 3 (ఫార్చ్యూనర్, వోల్వో, వోక్స్‌వ్యాగన్); నగదు రూ.9,00,000/-. గుర్తించబడిన ఆస్తుల మొత్తం (దస్తావేజు విలువ ప్రకారం) విలువ రూ.7,83,35,302/-.అదేవిధంగా, వీరికి 'ఏఆర్‌కే స్పిరిట్స్' పేరుతో మద్యం వ్యాపారంలో సుమారు రూ.80 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు, అలాగే తన భార్య మరియు పిల్లల పేర్లపై రెండు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసినట్లు కూడా గుర్తించారు.అదనపు ఆస్తులపై విచారణ ఇంకా కొనసాగుతోంది. కేసు దర్యాప్తు లో ఉంది..



# ఫ్యూచర్ సిటీలో షూటింగ్స్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా:** తెలంగాణలో భారత్ ఫ్యూచర్ సిటీ పేరు మార్మోగుతున్నది. ఇప్పటికే పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. అయితే ఫిల్మ్ సిటీలు నిర్మించేందుకు కూడా బాలీవుడ్ స్టార్లు సానుకూలంగా ఉన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ, అన్నపూర్ణ స్యూడియోలే కాదు.. మరి కొన్ని ఫ్యూచర్ సిటీ ప్రాంతంలోనే నిర్మించేందుకు ఒప్పందాలు జరుగుతున్నాయి. ఇటీవల ఫిల్మ్ సిటీలకు సంబంధించి "ఫిల్మ్ ఇన్ తెలంగాణ" సెషన్ జరిగింది. తెలంగాణను క్రియేటివ్ ఎకానమిలో ముందుంచేందుకు చర్చలు జరిగాయి. ఫ్యూచర్ సిటీలో ఫిల్మ్ స్టూడియోలు, ఫిల్మ్ సిటీల అభివృద్ధికి ఒప్పందాలు జరిగాయి.

**ఫిల్మ్ సిటీల డెవలప్‌మెంట్**

ప్రధానంగా ఫిల్మ్ సిటీల డెవలప్‌మెంట్ కోసం జరిగిన అగ్రిమెంట్స్ బాలీవుడ్ స్టార్లు అజయ్ దేవ్‌గణ్, సల్మాన్ ఖాన్‌లకు సంబధించినవి. ఇవి హైదరాబాద్‌ను గ్లోబల్ సినిమా హబ్‌గా మార్చడానికి సహాయపడతాయని ప్రభుత్వం భావిస్తున్నది. ఇక్కడ స్టూడియో నిర్మాణానికి అజయ్ దేవగణ్ ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో వరల్డ్-క్లాస్ ఫిల్మ్ స్టూడియో, ఫిల్మ్ సిటీ అభివృద్ధి. వీఎఫ్ఎక్స్, స్మార్ట్ స్టూడియో సౌకర్యాలు, కట్టింగ్-ఎడ్జ్ ప్రొడక్షన్ కెపాబిలిటీలు ఉంటాయి. అజయ్ దేవ్‌గణ్ రైజింగ్ తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్‌గా పని చేయనున్నారు. అలాగే బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ కు చెందిన సల్మాన్ ఖాన్ వెంచర్స్ ఇండస్ట్రీస్ రూ.10 వేల కోట్లతో రాష్ట్రంలో ప్రత్యేక టౌన్‌షిప్, ఫిల్మ్ అండ్ టెలివిజన్ స్టూడియో నిర్మించనున్నది. ఈ స్యూడియోలు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్నట్లు సినీ రంగంలో చర్చ జరుగుతుంది.

**పాత స్యూడియోలు కూడా..**

హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న అన్నపూర్ణ స్టూడియోను ఫ్యూచర్ సిటీకి తరలిస్తామని హీరో నాగార్జున ప్రకటించారు. ఈ స్యూడియోను తరలిస్తారా? లేక అక్కడ కూడా కొత్తది నిర్మిస్తారా? అన్నది తెలియలేదు. అయితే సువిశాలమైన స్టూడియోను నిర్మించాలన్న ఆలోచనలో ఉన్నారని మాత్రం టాక్. కేవలం స్టూడియో మాత్రమే కాకుండా మారుతున్న నిర్మాణ అవసరాలకు తగ్గట్టుగా అత్యాధునిక సౌకర్యాలతో ఫిల్మ్ ఫెసిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇవి నిర్మాణమైతే సినీ రంగంలోనూ హైదరాబాద్ కింగ్ మేకర్ అవుతుంది. ఇప్పటికే రామోజీ ఫిల్మ్ సిటీ పర్యాటకులను, సినిమా ఇండస్ట్రీని ఆకట్టుకుంటున్నది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రామోజీ ఫిల్మ్ సిటీ పేరు సంపాదించుకున్నది. అక్కడ ప్రతి రోజూ కనీసం నాలుగైదు సినిమాలు, వెబ్ సిరీస్, సిరియల్ షూటింగ్స్ జరుగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాల ప్రకారం బాలీవుడ్ హీరోలు, టాలీవుడ్ హీరోలు నిర్మాణాలు పూర్తి చేస్తే హైదరాబాద్ కంటెంట్ కింగ్‌గా మారుతుంది.

# ఇంటర్వ్యూ కి పిలిచి యువతిపై లైంగిక వేధింపులు..

- ఇంటర్వ్యూ కి పిలిచి యువతిపై లైంగిక వేధింపులు
- ఫతేనగర్‌లో ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ
- ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ యువతిపై లైంగిక వేధింపులు



**ఫతేనగర్,ఫ్లాష్ ఇండియా :** ఇంటర్వ్యూ కి పిలిచి యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఫతేనగర్ లోని ఓ ప్రైవేట్ స్కూల్ లో చోటుచేసుకుంది. ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఫతేనగర్‌లో ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ కి ఓ యువతి ఈనెల 21న వెళ్లింది. ఆమెకు నెలకు రూ.22 వేల జీతం ఇస్తానని, ఫోన్ కాల్స్ అటెండ్ చేయాలని, విజిటర్లతో మాట్లాడాలని స్కూల్ కరెస్పాండెంట్ చెప్పాడు. తన పీఏగా కూడా ఉండాలని చెప్పి.. అసభ్యకరంగా ప్రవర్తించినట్లు యువతి పోలీసులకు తెలిపింది. గదికి గొళ్ళెం పెట్టి లైంగికంగా వేధించాడని బాధితురాలు ఫిర్యాదు చేసింది. మొబైల్‌లో రికార్డ్ చేయడానికి ప్రయత్నించగా.. ఫోన్ లాక్కున్నాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. ఘటనపై కేసు నమోదు చేసిన సనత్ నగర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# అభాసుపాలవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో చేస్తున్న డ్రామాలతో రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో అందరి కొంపలు ముంచిన కేటీఆర్ ను సాక్షిగా విచారణకు పిలిచి వాంగ్మూలం తీసుకోవడమే విడ్డూరంగా ఉందన్నారు. ఫాంహౌస్‌కు, ఏఐసీసీకి మధ్య డీల్ కుదిరేదాకా ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో డ్రామాలు కొనసాగిస్తారని అన్నారు. ఇవాళ హకీంపేటలో ఆయన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన, నిజాయితీవంతులైన అధికారులు సిట్‌లో ఉన్నారని చెప్పిన బండి సంజయ్, వారిని స్వేచ్ఛగా పని చేయనీయకుండా రాష్ట్ర ప్రభుత్వం అజమాయిషీ చేస్తుందని అన్నారు. తాము చెప్పినట్లుగా విచారణ జరగాలని అధికారులపై బెదిరింపులకు పాల్పడుతోందని అన్నారు. ప్రజలు ఫోన్ ట్యాపింగ్ విచారణను చూసి నవ్వుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత తేటతెల్లమవుతోందని బండి సంజయ్ విమర్శించారు.ఇక రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అల్లాడుతున్నారని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బండి విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి, కేంద్రం నిర్వహిస్తున్న ఉద్యోగాల భర్తీకి ఉన్న తేడాను గమనించాలని కోరారు. టీజీపీఎస్సీ అంటేనే లీకేజీలు, పైరవీలు, కోర్టు కేసులని అన్నారు. ఆందోళనలు, ధర్నాలతో ఏళ్ల తరబడి పరీక్షలు, నియామకాలు సాగుతున్నాయని కామెంట్ చేశారు. కానీ, మోదీ ప్రభుత్వం ఒక్క పైరవీకి, అవినీతికి, లీకేజీలకు ఆస్కారం లేకుండా జాబ్ క్యాలెండర్ ఇచ్చి క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేస్తోందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేసినా చేయకపోయినా నిరుద్యోగులెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో నిరుద్యోగులు తమ కాళ్లపై తాము నిలబడుతూ పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదుగుతున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు.

# రూ. 80 లక్షలకు ఒప్పందం...?




**ఆలేరు,ఫ్లాష్ ఇండియా :** జోన్ మారకుండా ఉండేందుకు రూ. 80 లక్షలు అప్పగింత.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని విద్యుత్ శాఖలోని భువనగిరి డివిజన్‌లోని రూరల్ జోన్‌లో గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న విద్యుత్తు ఏఈ ల బదిలీల విషయంలో సూర్యునికి మరో పేరు గల యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని ఒక గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు, విద్యుత్ కాంట్రాక్టర్ల జేఏసీ రాష్ట్ర నాయకుడనని చెప్పుకొనే ఒక వ్యక్తి.. అలాగే ఇదే పేరుతో తన సామజిక వర్గానికి చెందిన భువనగిరి విద్యుత్ శాఖలో డివిజన్ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఒక అధికారి.. ఈ ఇద్దరు అవినీతి సూర్యులు కలిసి వీరి సామజిక వర్గానికే చెందిన టీజీఎస్పీడీసీఎల్‌లోని ఒక డైరెక్టర్ ఏఈల బదిలీల విషయంలో "చక్రం" తిప్పినట్లు సమాచారం!!

**ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ..**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీజీ ఎస్పీడీసీఎల్‌లో మొత్తం ఐదు జోన్లు ఉన్నాయి. వీటిలో మెట్రో, మాస్టర్ ప్లాన్, రంగారెడ్డి, మేడ్చల్, రూరల్, జోన్లు ఉన్నాయి. ఈ ఐదు జోన్లలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ ఏఈ ల నుంచి ఆ పై స్థాయి అధికారులు అదే జోన్లో ఐదు సంవత్సరాలు మించి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఇతర జోన్‌లో ఈ నెల 27 లోగా బదిలీలు చేసి ఈనెల 29 వరకు వారిని రిలీవ్ చేయాలని.. రిలీవ్ అయినా ఉద్యోగులు ఫిబ్రవరి 1న బదిలీ అయిన జోన్ల స్థానంలో రిపోర్ట్ చేయాలనీ, టీజీ ఎస్పీడీసీఎల్,సిఎండి కార్యాలయం నుంచి ఈనెల 20న మెమో నెంబర్ CE(HRD&TRG)/GM(ADM)/AS/(EStt)/PO CESTT-I/E. NO 720/2026 తెలంగాణలోని టీజీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ శాఖ కార్యాలయాలకు మార్గదర్శకాలు జారీ చేశారు.

**ఈ జోన్ నుండి బదిలీ చేయకుండా ఉండేందుకు..?**

ఈ మార్గదర్శకాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి డివిజన్లో రూరల్ జోన్‌లో గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఎనిమిది మంది ఏఈలు తమను ఈ జోన్ నుండి బదిలీ చేయకుండా ఉండేందుకు ఆలేరు మండలానికి చెందిన అధికార పార్టీకి చెందిన పార్టీకి నాయకుడు విద్యుత్ కాంట్రాక్టర్ల రాష్ట్ర జేఏసీ నాయకుడని చెప్పుకునే సూర్యుడు వ్యూహ రచన చేశాడు. తన సామాజిక వర్గానికి చెందిన భువనగిరి డివిజన్ స్థాయిలో విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న తన పేరు గల సూర్యుడి అనే అధికారితో సంప్రదింపులు జరిపి సీఎండీ కార్యాలయంలో పై ఇద్దరి అవినీతి సూర్యుల సామాజిక వర్గానికి చెందిన సీఎండీ కార్యాలయంలోని ఒక డైరెక్టర్ తో "చక్రం" తిప్పినట్లు పక్కా సమాచారం.!!

**రూ. 80 లక్షలకు ఒప్పందం...?**

ఈ రూరల్ జోన్‌లో గత ఐదు సంవత్సరాలుగా ఏఈ లుగా విధులు నిర్వహిస్తున్న ఎనిమిది మంది ఏఈలు తమను ఈ జోన్ నుండి బదిలీ చేయకుండా ఉండేందుకు ఈ ఇద్దరు అవినీతి సూర్యులు ఈనెల 22న హైదరాబాద్ చెంగిచెర్లలోని తులిప్స్ హోటల్లో 8 మంది విద్యుత్ శాఖ ఏఈలు, ఈ అవినీతి సూర్యులకు విందు పార్టీ ఏర్పాటు చేసి తమను ఈ రూరల్ జోన్ నుంచి మార్చకుండా ఉండేందుకు ఒక్కొక్కరు రూ. 10 లక్షలు చొప్పున మొత్తం రూ. 80 లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని రూ. 80 లక్షలు అవినీతి సూర్యులకు ముట్ట చెప్పినట్టు సమాచారం!!

# మావోయిస్టుల లొంగుబాటు..

**గోదావరిఖని:** లొంగిపోయిన మావోయిస్టుకు పునరావాస పథకం.. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు రామగుండం కమిషనరేట్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని లొంగిపోయారని వెల్లడించారు. తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకున్నామన్నారు. మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టులని తెలిపారు. వీరు ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారన్నారు. ధర్మాజీ శ్రీకాంత్, పొడియం కాములు, ముడియం జోగ, కుంజం లక్కె (స్త్రీ), మోదం భీమ, కుంజం ఉంగా, ముడికం సుక్రం, ముడియం మంగు లొంగిపోయారు.

**తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలి..**

శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణకి చెందినవాడు, మిగిలిన వాళ్ళందరూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, గంపుర్ గ్రామం, గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవారని తెలిపారు. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తామన్నారు. స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నివిధాల తోడ్పాటును అందిస్తుందని, మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. అజ్ఞాతంలో ఉన్న అదిలాబాద్, కరీంనగర్ జిల్లా మావోయిస్టులు గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం. ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్‌లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్ ఐ లు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి
7730032999
flashindiadaily@gmail.com

# ఇక వాళ్లదే ఖర్చు!

**నిర్మల్,ఫ్లాష్ ఇండియా :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల వేడి మొదలవడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గతంలో కౌన్సిలర్లు తమ సొంత ఖర్చుతో పోటీ చేసేవారు, కానీ ఇప్పుడు చైర్మన్ పదవి దక్కాలంటే కౌన్సిలర్ల మద్దతు అనివార్యం కావడంతో చైర్మన్ అభ్యర్థులే కౌన్సిలర్ల ఖర్చులో సగభాగాన్ని భరిస్తున్నారు. నియోజకవర్గాల్లో తమ పట్టు కోల్పోకుండా ఉండటానికి ఎమ్మెల్యేలు కూడా ఒక్కో అభ్యర్థికి లక్షలాది రూపాయలు సర్దుబాటు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల వంటి మున్సిపాలిటీల్లో గెలుపు కోసం చైర్మన్ ఆశావహులు ఒక్కో కౌన్సిలర్ అభ్యర్థికి రూ. 3 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నయా రూల్ అభ్యర్థులపై ఆర్థిక భారాన్ని పెంచుతోంది. పురపాలక సంఘాల ఎన్నికలకు సంబంధించి కౌన్సిలర్ల పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు కొంతమేర ఆర్థిక చేయూత అందుతున్నది. గతంలో ఎవరికి వారుగా కౌన్సిలర్ అభ్యర్థులు ఖర్చు చేసే పరిస్థితి ఉండేది. కానీ తాజాగా మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పదవులు ఆశిస్తున్న వారు కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న వారికి ఆర్థికంగా చేయూత ఇచ్చే పరిస్థితులు తాజాగా ఎదురవుతున్నాయి. దీనికి తోడు నియోజకవర్గాల శాసనసభ్యులు తమ పట్టు నిలుపుకునే ప్రయత్నంలో కౌన్సిలర్లు చైర్మన్ అభ్యర్థులకు కొంత ఆర్థిక చేయూత ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది.

**సగం ఖర్చు చైర్మన్ అభ్యర్థులదే..**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు, లక్సెట్టిపేట, బెల్లంపల్లి, క్యాథన్‌పల్లి, ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలోని నిర్మల్, బైంసా, ఖానాపూర్ పురపాలక సంఘాలకు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈసారి మెజారిటీ మున్సిపాలిటీలు బీసీ అభ్యర్థులకు ఖరారయ్యాయి. అయితే మున్సిపల్ చైర్మన్ స్థానం దక్కాలంటే ఖచ్చితంగా కౌన్సిలర్ల మెజారిటీ సాధించాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలోనే ఆయా రాజకీయ పార్టీలు చైర్మన్ పదవులపై దృష్టి పెట్టిన నేపథ్యంలో ముందుగా కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకునే పనిలో పడ్డాయి. ఇందుకు ఆర్థికంగా చైర్మన్ అభ్యర్థులను ముందస్తుగానే ఖరారు చేస్తున్నాయి. చైర్మన్ అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కౌన్సిలర్లకు కనీసం రూ. 3లక్షల నుంచి రూ. 5లక్షల వరకు ఆర్థికంగా చేయూతను ఇచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేసుకుంటున్నారు. నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల వంటి మున్సిపాలిటీల్లో చైర్మన్ పదవి ఆశిస్తున్న వారు రూ. 5లక్షలు నుంచి రూ. 10లక్షల వరకు ఒక్కొక్క కౌన్సిలర్ అభ్యర్థులకు ఆర్థిక చేయూత ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఎన్నికల నియమావళి ప్రకారం ఈస్థాయిలో ఖర్చు లేకపోయినప్పటికీ పరోక్షంగా ఎన్నికల కమిషన్ దృష్టిలో పడకుండా జరిగే ఖర్చులో భాగంగా డబ్బులు ఖర్చు పెడుతున్నట్లు సమాచారం.

**ఎమ్మెల్యేలకు తప్పని ఖర్చు..**

ఇదిలా ఉంటే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఆయా నియోజకవర్గాల్లో తమ పట్టు నిలుపుకునేందుకు నియోజకవర్గాల శాసనసభ్యులు సైతం కౌన్సిలర్ అభ్యర్థులకు ఎంతో కొంత ఖర్చు చేసే పరిస్థితి కనిపిస్తున్నది. కనీసం ఒక్క అభ్యర్థికి రూ. 2లక్షల నుంచి రూ. 3లక్షల మేర ఎమ్మెల్యేలు సర్దుబాటు చేసేందుకు ప్లానింగ్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. మున్సిపల్ స్థానాలు చేజారితే భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికల నాటికి తమ ఉనికి ప్రశ్నార్థకం అవుతుందన్న ఆలోచనతో ఎమ్మెల్యేలు సైతం మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేసే పరిస్థితి తలెత్తుతున్నది. చైర్మన్ అభ్యర్థులు కౌన్సిలర్ అభ్యర్థులు బలంగా లేని చోట ఎమ్మెల్యేలకు ఆర్థిక భారం మరింత పెరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మంచిర్యాల కార్పొరేషన్, నిర్మల్, బైంసా, ఆదిలాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి మున్సిపాలిటీలలో ఖర్చు భారీగా అవుతుందన్న ప్రచారం మొదలైంది. ఈ మున్సిపాలిటీలపై ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు దృష్టి పెట్టి ఎలాగైనా చైర్మన్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకునే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం.

# పొత్తు వ్యవహారంలో సక్సెస్?

**వైరా,ఫ్లాష్ ఇండియా :** వైరా మున్సిపాలిటీ ఎన్నికల వ్యవహారంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తుంది. ఇప్పటికే ఆ పార్టీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని కూడా పూర్తి చేసింది. అంతేకాకుండా మున్సిపాలిటీ ఎన్నికల్లో సీపీఎం పార్టీ కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకోకుండా నిలవరించటంలో బీఆర్ఎస్ సక్సెస్ అయింది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీలోని నాయకులు అంతర్గతంగా తమ పార్టీ చైర్మన్ అభ్యర్థిని కూడా ఖరారు చేసుకున్నట్లు తెలుస్తోంది. వైరా మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు సతీమణి కట్టా స్వరూప రాణి చైర్మన్ అభ్యర్థినిగా ఖరారైనట్లు సమాచారం. ఈ మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఓ స్పష్టతతో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా బీఆర్ఎస్, సీపీఎం పార్టీల పొత్తు కూడా ఖరారు అయినట్లు సమాచారం. శుక్రవారం సాయంత్రం వైరాలోని బోడెపూడి భవన్ లో సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకులు మున్సిపాలిటీలోని నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైరా మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆరు వార్డులతో పాటు వైస్ చైర్మన్ తీసుకోవాలని సీపీఎం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్ సీపీఎం కు 4 లేదా 5 వార్డులతో పాటు వైస్ చైర్మన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ కాంగ్రెస్ లోని అసంతృప్తుల వైపు చూస్తోంది. కాంగ్రెస్ గ్రూపు రాజకీయాల వల్ల వార్డు టికెట్టు రాని అసంతృప్తులను తమ వైపు తిప్పుకోవాలని బీఆర్ఎస్ ఎత్తుగడలు వేస్తోంది. ఇప్పటికే కొంతమంది కాంగ్రెస్ నాయకులతో మధ్యవర్తులతో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడించారని సమాచారం. అయితే కొంతమంది నాయకులు తమకు కాంగ్రెస్ టికెట్ రాకపోయినా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని, బీఆర్ఎస్ వైపు వెళ్ళమని చెప్పినట్లు సమాచారం. ఇంకొంతమంది నాయకులు ఎన్నికలకు సమయం ఉంది కదా ఆలోచిద్దాం అనే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇచ్చేందుకు బీఆర్ఎస్ తనకున్న అన్ని మార్గాలను అన్వేషిస్తోంది.

# కేసీఆర్‌తో కేటీఆర్ సమావేశం..



**ములుగు,ఫ్లాష్ ఇండియా :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి శనివారం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేరుకున్నారు. శుక్రవారం సిట్ ముందు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై విచారణకు హాజరైన అనంతరం, రాజకీయ పరిస్థితుల పై కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ అయినట్లు పార్టీ వర్గాల సమాచారం. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ కేసు రాజకీయంగా ప్రభావం చూపకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అంశాల పై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ వివాదాన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తోందని, దానికి తగిన ప్రతిస్పందన ఎలా ఇవ్వాలన్న దాని పై లోతైన సమీక్ష జరిగినట్లు సమాచారం. అలాగే పార్టీ శ్రేణుల్లో ఎలాంటి అయోమయం లేకుండా స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వాల్సిన అవసరం పై కూడా ఇద్దరూ చర్చించినట్లు తెలిసింది. ఈ భేటీ బీఆర్ఎస్ రాజకీయ వ్యూహాలకు కీలకంగా మారిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఫ్యాక్షన్ సంస్కృతిని ఈ గడ్డ సహించదు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఓవైపు ముఖ్యమంత్రి అధికార మత్తులో విదేశాల్లో జల్సాలు చేస్తుంటే కింద కాంగ్రెస్ గుండాలు మద్యం మత్తులో వీరవిగుతూ విధ్వంసం సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నిన్న మంత్రి సీతక్క హాజరైన కార్యక్రమలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై జరిగిన దాడి ఘటనను ఆయన ఖండించారు. సాక్షాత్తూ రాష్ట్ర మంత్రి సీతక్క సమక్షంలోనే పట్టపగలు కొందరు కాంగ్రెస్ గుండాలు తాగొచ్చి వీధిరౌడీల్లా వ్యవహరించడం తెలంగాణలో దిగజారిన శాంతిభద్రతలకు అద్దంపడుతోందని మండిపడ్డారు. ఈ మేరకు ఇవాళ ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేసిన కేటీఆర్.. అధికారికంగా జరిగే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల వద్ద కూడా "డ్రంక్ అండ్ డ్రైవ్" టెస్టులు పెట్టాల్సిన దుస్థితి తెలంగాణలో నెలకొని ఉందన్నారు.

**ఫ్యాక్షన్ సంస్కృతిని ఈ గడ్డ సహించదు:**

ముఖ్యమంత్రే స్వయంగా నేరాలను పెంచి పోషించేలా ప్రకటనలు చేస్తున్న నేపథ్యంలోనే క్షేత్రస్థాయిలో లా అండ్ ఆర్డర్ ను తీవ్రంగా దెబ్బతీసే సంఘటనలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ పార్టీతోపాటు తెలంగాణ సమాజం కూడా ఈ గడ్డపై ఇలాంటి ఫ్యాక్షన్ సంస్కృతిని ఎట్టిపరిస్థితుల్లో సహించదన్నారు. ఇప్పటికే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాతపెట్టిందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రికి, అధికార పార్టీ అరాచక పర్వానికి తెలంగాణ ప్రజలు తప్పకుండా సరైన గుణపాఠం చెబుతారన్నారు.

# సొంత చెల్లెనే మోసం చేసిన వ్యక్తి కేటీఆర్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** సొంత చెల్లెనే మోసం చేసిన వ్యక్తి కేటీఆర్ అని మంత్రి సీతక్క విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు పోయి సిగ్గు లేకుండా మాట్లాడొద్దని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంటి అల్లుడు ఫోన్నే ట్యాపింగ్ చేశారని కేసీఆర్ బిడ్డ కవిత ఆరోపిస్తుంది.. బీఆర్ఎస్ నేతలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం (జనవరి 24) సీతక్క మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల గోసను అర్థం చేసుకొని సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 24 గంటలోనే మహిళలకు ఫ్రీబస్ ఏర్పాటు చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం తప్పా బీఆర్ఎస్ నాయకులకు ఇంకో పని లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని చురకలంటించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. పదేండ్లలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు పదువులు శాశ్వతం కాదు.. పనులు శ్వాశతమన్నారు. మేడారంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమ్మక్క సారక్క తల్లులు చూసుకుంటారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

# అభాసుపాలవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో చేస్తున్న డ్రామాలతో రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో అందరి కొంపలు ముంచిన కేటీఆర్‌ను సాక్షిగా విచారణకు పిలిచి వాంగ్మూలం తీసుకోవడమే విడ్డూరంగా ఉందన్నారు. ఫాంహౌస్‌కు, ఏఐసీసీకి మధ్య డీల్ కుదిరేదాకా ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో డ్రామాలు కొనసాగిస్తారని అన్నారు. ఇవాళ హకీంపేటలో ఆయన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన, నిజాయితీవంతులైన అధికారులు సిట్‌లో ఉన్నారని చెప్పిన బండి సంజయ్, వారిని స్వేచ్ఛగా పని చేయనీయకుండా రాష్ట్ర ప్రభుత్వం అజమాయిషీ చేస్తుందని అన్నారు. తాము చెప్పినట్లుగా విచారణ జరగాలని అధికారులపై బెదిరింపులకు పాల్పడుతోందని అన్నారు. ప్రజలు ఫోన్ ట్యాపింగ్ విచారణను చూసి నవ్వుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత తేటతెల్లమవుతోందని బండి సంజయ్ విమర్శించారు. ఇక రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అల్లాడుతున్నారని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బండి విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి, కేంద్రం నిర్వహిస్తున్న ఉద్యోగాల భర్తీకి ఉన్న తేడాను గమనించాలని కోరారు. టీజీపీఎస్సీ అంటేనే లీకేజీలు, పైరవీలు, కోర్టు కేసులని అన్నారు. ఆందోళనలు, ధర్నాలతో ఏళ్ల తరబడి పరీక్షలు, నియామకాలు సాగుతున్నాయని కామెంట్ చేశారు. కానీ, మోదీ ప్రభుత్వం ఒక్క పైరవీకి, అవినీతికి, లీకేజీలకు ఆస్కారం లేకుండా జాబ్ క్యాలెండర్ ఇచ్చి క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేసినా చేయకపోయినా నిరుద్యోగులెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో నిరుద్యోగులు తమ కాళ్లపై తాము నిలబడుతూ పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదుగుతున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు.

**కేసీఆర్ కుటుంబంతో వచ్చి ప్రమాణం చేయాలె**

మాజీ సీఎం కేసీఆర్.. తమ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరగలేదని కుటుంబ సభ్యు లతో కలిసి వచ్చి దేవుడిపై ప్రమాణం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాలు విసిరారు. ఇవాళ నాంపల్లిలోని పార్టీ కార్యాల యంలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. తాను ఇదివరకు చాలా సార్లు సవాలు విసిరినా స్వీకరించలేదన్నారు. ఇప్పుడైనా స్వీకరించాలని డిమాండ్ చేశారు. తన ఫోన్ కూడా టెర్రరిస్ట్ పేరుతో ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెప్ప దానికి కేటీఆర్ కు సిగ్గుండా లని ఫైర్ అయ్యారు. కేటీఆర్ ఎన్ని కుటుంబాలను, ఎంత మంది జీవితాలను నాశనం చేశారో గుర్తు చేసుకోవాలని అన్నారు. నిజాం అరాచకాలను మర్చిపోయినా... కేటీఆర్ అరా చకాలు మరువలేకపోతున్నామని చెప్పారు. చిన్నా చితక, ముసలి ముతక.. ఎవరిని వదలకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందని అన్నారు. సిరిసిల్ల కేంద్రంగానే ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. కేటీఆర్ ను వాంగ్మూలం కోసమే పిలిచామని ప్రభుత్వం అంటున్నదని, అంటే క్లీన్ చిట్ ఇచ్చినట్టేనా...? అని ప్రశ్నించారు. మంత్రుల మాటలు సిట్ అధికా రులను బుల్డోజ్ చేసేలా ఉన్నాయన్నారు. సిట్ అధికారులు మంచి వారని, వారికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని కోరారు. కేటీఆర్ కు కారు రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసు లొట్ట పీసు కేసుల అనిపిస్తుందే మోనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఏమీ చేయదని కేసీఆర్ కుటుంబానికి నమ్మకం ఉందని ఆరోపించారు. తనను సిట్ విచారణకు పిలిచి అన్ని ఆధారాలను తనకు చూపించారని, తాను విచారణకు వెళ్లి ఆరు నెలలు అయ్యిందని, ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేని అన్నారు. టీవీ సీరియల్ మాదిరిగా ఆర్నెల్ల నుంచి ఫోన్ ట్యాపింగ్ కేసును వాడుకుంటున్నారని ఆరోపించారు. ఏదైనా స్కాం ఆరోపణలు రాగానే టాపిక్ డైవర్షన్ కోసం ఫోన్ ట్యాపింగ్ కేసును ఉపయోగిస్తున్నారని ఆరోపించారు.

**సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

2014 నుంచి ఇప్పటి వరకు సింగరేణి గనుల కేటాయింపుపై శ్వేతపత్రం విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నా యని ఆరోపించారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని, ఇప్పుడు మంత్రులు, దళారులు అలాగే తయారయ్యారని అన్నారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి భట్టి చెబుతున్నారని అన్నారు. రెండు పార్టీల దోపిడీపై విచారణ జరగాలని అన్నారు. సింగరేణిలో దోచుకున్న సొమ్ముతోనే బీఆర్ఎస్ పార్టీని ఇన్నాళ్లు నడిపించారని అన్నారు. రూ. 42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభు త్వం దోచుకుందని, సంస్థను అప్పులు పాలు చేసిందని అన్నారు.

# నైనీ టెండర్లను ఎందుకు రద్దు చేశారు?

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా 'బీటింగ్ అరౌండ్ ద బుష్' లా ఏదో చెప్పి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మసిబూసి మారేడు కాయ చేశారమి మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం అన్నారు. ఇవాళ మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. 'భట్టి విక్రమార్కను నేను సూటిగా అడుగుతున్నా.. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు? నిన్న నేను బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా నేటి ప్రెస్ మీట్ లో మాట్లాడలేదు? నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు?' అని ప్రశ్నించారు.

**మా మీదకు నెట్టితే నిజాలు అబద్ధాలు అయిపోవు:**

సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బీఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు, జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని హరీశ్ రావు అన్నారు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు? అని నిలదీశారు. ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేశామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు అన్నారు. సైట్ విజిట్ అమలయ్యింది, నైనీ రద్దు జరిగింది అంటే.. స్కాం జరిగినట్లే కదా? అని ప్రశ్నించారు. 'భట్టి విక్రమార్క గారు.. మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యంతోనే లేఖ రాశాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్ధం' అన్నారు.

# పంతం నెగ్గించుకున్న మునుగోడు ఎమ్మెల్యే!




**సంస్థాన్ నారాయణపురం,ఫ్లాష్ ఇండియా :** నియోజకవర్గంలో తాను చెప్పినట్లు వింటే ఓకే లేదంటే ఎలా దారికి తెచ్చుకోవాలో మునుగోడు ఎమ్మెల్యేకు చెప్పనక్కరలేదు. మునుగోడు నియోజకవర్గంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎక్సైజ్ పాలసీకి వ్యతిరేకంగా మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత వైన్సులు ఓపెన్ చేసి ఆరు గంటలకు సిట్టింగ్ పర్మిట్ రూంలోకి అనుమతించాలని మునుగోడు ఎమ్మెల్యే వైన్స్ యజమానులను ఆదేశించారు. అయితే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం వైన్సులు ఓపెన్ చేస్తే తమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని భావించిన యజమానులు ఎక్సైజ్ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రెండు రోజుల క్రితం ఎక్సైజ్ పాలసీ ప్రకారం ఉదయం 10 గంటలకు వైన్స్‌లు ఓపెన్ చేసి ఉంచారు. అయితే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనుచరులు వచ్చి వైన్ షాపులను బలవంతంగా మూసి వేయించిన విషయం కూడా తెలిసిందే. తిరిగి మరుసటి రోజు ఎక్సైజ్ శాఖ అధికారులు ఉదయమే వైన్స్ వద్దకు చేరుకొని వైన్స్‌లు ఓపెన్ చేయించారు. అయితే అనుచరులు వచ్చి బంద్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడంతో మునుగోడు ఎమ్మెల్యే సరికొత్త ఆలోచన చేసినట్లు సమాచారం.

**వైన్స్ దగ్గరలోనే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు!**

అయితే మందుబాబులను వైన్ షాపులో మందు తాగకుండా ఉండాలంటే ఏం చేయాలనే ఆలోచన మునుగోడు ఎమ్మెల్యే చేసినట్లు తెలుస్తుంది. శుక్రవారం ఎక్సైజ్ శాఖ అధికారులు బలవంతంగా వైన్సులు ఓపెన్ చేయించి నడిపించిన విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లినట్లు సమాచారం. దీన్ని సీరియస్‌గా తీసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్థానిక పోలీసులను పురమాయించారు. వైన్స్ దగ్గర్లో అష్టదిగ్బంధనం చేసి స్థానిక పోలీసులతో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. దీంతో ఒక్క సంస్థాన్ నారాయణపురంలోనే శుక్రవారం రాత్రి సుమారు 10 కేసులు నమోదు అయినట్లు సమాచారం. దీంతో నియోజకవర్గంలో తాను చెప్పిన టైమింగ్స్ పాటిస్తే యజమానులకు సహకరిస్తామని లేదంటే తమ తడాఖా ఏందో చూపిస్తామని హెచ్చరిక జారీ చేసినట్లయింది.

**ఒంటిగంటకు వైన్స్ ఓపెన్...**

శుక్రవారం సాయంత్రం వైన్ షాపుకు దగ్గర్లో స్థానిక పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఏర్పాటు చేసిన విషయం తెలుసుకున్న పోలీసులు శనివారం ఎమ్మెల్యే చెప్పిన టైమింగ్స్‌ని పాటించాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. దీంతో శనివారం సంస్థ నారాయణపురం మండలంలోని వైన్సులు మధ్యాహ్నం ఒంటి గంటకే తెరుచుకున్నాయి. దీంతో వైన్ షాప్ యజమానులను తన దారికి ఎలా తెచ్చుకోవాలో తెలుసుననే సంకేతం ఎమ్మెల్యే వారికి ఇచ్చినట్లు అయింది.

# కేసీఆర్ కుటుంబ ఆస్తుల పై కాంగ్రెస్ ఎమ్మెల్యే హాట్ కామెంట్స్



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ ఆస్తులపై కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు.. వచ్చాక కేసీఆర్ ఆస్తుల వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని నిలువునా దోచుకుందని ఆరోపించారు. కేసీఆర్ తీరును తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. జిల్లాలను రద్దు చేస్తామని ఎవరూ చెప్పలేదు.. తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రజలను రెచ్చగొట్టడమే బీఆర్ఎస్ నేతల పని అని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా రెండేళ్లలోనే అనేక హామీలు నెరవేర్చామని అన్నారు. మహిళలకు ఉచితబస్సు, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు భరోసా, రైతుభరోసా ఇలా చెప్పుకుంటూ పోతే అనే హామీలు అమలు చేశామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ఎంత మంచిపని చేసినా విమర్శించడమే పనిగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.


# ప్రజలు మెచ్చినవారికే పార్టీ టికెట్

**షాద్‌నగర్,ఫ్లాష్ ఇండియా :** షాద్‌నగర్ మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు నీతిగా, నిజాయితీగా కంకణం కట్టుకున్నానని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని మూడు వేల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జన ప్రభంజనం యాత్రను ఎమ్మెల్యే నిర్వహించారు. మున్సిపాలిటీ మొదటి వార్డులోని శ్రీ చౌడమ్మ గుట్ట, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు వార్డుల్లో జన ప్రభంజనం యాత్ర నిర్వహించి ప్రజలతో కలిసి మాట్లాడారు. ఈ యాత్రలో ప్రజలతో నేరుగా మమేకమై కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోటళ్లలో దోశలు వేస్తూ, ఇస్త్రీ దుకాణాల్లో బట్టలు ఇస్త్రీ చేస్తూ, కూరగాయలు, పూలు, పండ్ల విక్రేతలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఈడెన్ ఫంక్షన్ ప్లాజాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మున్సిపల్ శాఖను తన వద్దే ఉంచుకొని భారీ నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 200 కోట్ల ఆర్‌ఓబీ నిధులు, రూ. 50 కోట్ల మున్సిపల్ డెవలప్‌మెంట్ ఫండ్‌తో పాటు అదనంగా హెచ్‌ఎండిఏ నిధులు కూడా అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా అందరికీ నచ్చేలా మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధిని రెండేళ్లలో చేసి చూపించామని అన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డును అభివృద్ధి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజ్, పార్కుల అభివృద్ధి, విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యను ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిష్కరిస్తూ విద్యుత్ స్తంభాలు, వైర్లను మార్చి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. పాత జాతీయ రహదారిని అభివృద్ధి చేసి ప్రజల సమస్యలను పరిష్కరించామని, పరిగి రోడ్డును ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు పనులు ప్రారంభించామని తెలిపారు. అన్ని పార్టీల సహకారంతో షాద్‌నగర్ పాత జాతీయ రహదారి ముఖ్య కూడలి విస్తరణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ఇప్పటికే టిడిఆర్ చెల్లింపులు చేశామని, మరింత నష్టపరిహారం అందించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడతామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జేసీబీలు పెట్టి ఇళ్లను కూల్చారని, ప్రజల పై తప్పుడు కేసులు పెట్టి అన్యాయాలు, అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీని నీతిగా, నిజాయితీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద ర్యాలీలో వ్యాపారులు, మహిళలు, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని హామీ ఇచ్చారని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 28 వార్డుల్లో ప్రజలు నచ్చిన, మెచ్చిన వారినే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నిలబెడతామని తెలిపారు. ఇందుకోసం పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక కోసం అబ్జర్వర్ కమిటీల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని అన్నారు. పోటీ చేసే అవకాశం రాని పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇస్తామని చెప్పారు. షాద్‌నగర్ ప్రజలు అభివృద్ధి, న్యాయం, ధర్మం వైపు నిలిచే నాయకుడిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రూ. 1,350 కోట్లతో షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. గత రెండేళ్లలో రూ. 88 కోట్లతో షాద్‌నగర్ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్ సమస్య పరిష్కారం, పార్కుల అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇతర పార్టీల నాయకులను గతంలో ఏమి అభివృద్ధి చేశారో ప్రశ్నించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఫరూక్‌నగర్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాశీనాథ్ రెడ్డి, అగ్గనూరి విశ్వం, బాలరాజ్ గౌడ్, అగ్గనూరి బస్వం, బాబర్ అలీ ఖాన్, అందె మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# మోదీ భారత్‌లో కొత్త మిథ్యావాదం

సంక్రాంతి పండుగ జరుపుకున్న ఆనందోత్సాహాలలో ఉండివుంటారు కదూ, శుభాకాంక్షలే నివేదిస్తాను. ఎందుకంటే అవే వెల్లువెత్తుతున్నాయి మరి. రిటైల్ ద్రవ్యోల్బణం (వినియోగ వస్తువుల ధరల సూచీ ద్రవ్యోల్బణం అని కూడా అంటారు) 1.33 శాతం; 2025--26 ఆర్థిక సంవత్సరానికి స్థూల దేశీయోత్పత్తి పెరుగుదల రేటు 7.4 శాతంగా అంచనా వేశారు. భేష్, మరోక భేష్‌ను కూడా మనం జోడించి తీరాలని నేను భావిస్తున్నాను. ఎందుకు? మన సువిశాల భారతదేశంలో ఎక్కడా నిరుద్యోగమనేది లేదు. కనీసం మనకు కలవరపాటు కలిగించే లేదా కలవరం చెంది తీరాల్సిన తరహా నిరుద్యోగం లేనేలేదు!ఉద్యోగాలు కోరుకునేవారే లేరు! సహేతుకమైన కారణాలతోనే నేను ఈ మాట అంటున్నాను. ప్రభుత్వంలోను, ప్రభుత్వ అనుబంధ సంస్థలలోను వేలాది ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. అయినా వాటిని కోరుకునేవారు లేరు. అవి ఎంతకూ భర్తీ కావడం లేదు. మంచి వేతనం (8వ వేతన సంఘం ఇంకా పెంచుతుంది), కరువు భత్యం, వార్షిక వేతన పెంపుదలలు, ప్రమోషన్లు, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, హెచ్‌ఆర్‌ఏ, ప్రయాణ రాయితీలు, వేతన లబ్ధితో సెలవులు, అడ్వాన్సులు, రుణ సదుపాయాలు, యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ -- సుఖవంతమైన జీవితానికి ఇంతకు మించిన భరోసా ఏముంటుంది? అయినా యువతీయువకులు ఈ ఉద్యోగాలను తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. ఉద్యోగ ఆరాటం లేని తరం కాబోలు ఇది. ప్రభుత్వం వేలాది ఉద్యోగాలను మంజూరు చేసింది. అయినా అవి ఖాళీగానే ఉంటున్నాయి. ఈ అసాధారణ పరిస్థితిని చూస్తుంటే మీకేమనిపిస్తుంది? నిరుద్యోగం లేదని, ఉద్యోగాలకు అర్రులుచాస్తున్నవారు లేరనే కదా?విద్యా మంత్రిత్వశాఖ సమాచారం ప్రకారం ఏప్రిల్ 1, 2024 నాటికి కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో మంజూరు అయిన, ఖాళీగా ఉన్న ఉద్యోగాల లెక్కలు ఇలా ఉన్నాయి: బోధనా సిబ్బంది-- మంజూరు అయినవి 18,940 కాగా ఖాళీగా ఉన్నవి/ భర్తీ కానివి 5,060; బోధనేతర సిబ్బంది ఉద్యోగాలు: మంజూరు అయినవి 35,640 కాగా ఖాళీగా ఉన్నవి, భర్తీ కానివి 16,719. మరింత స్పష్టంగా చెప్పాలంటే కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో 27శాతం అధ్యాపక ఉద్యోగాలు, 47శాతం బోధనేతర సిబ్బంది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. జూన్ 2025 నాటికి కేవీఎస్ (కేంద్రీయ విద్యా సంఘటన్)లో 7,765 బోధనా సిబ్బంది పోస్టులు, ఎన్‌వీఎస్ (నవోదయ విద్యాసమితి)లో 4,323 ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అయినప్పటికీ విద్యారంగం ప్రవర్ధమానమవుతోందని ప్రభుత్వం నిశ్చిత స్వరంతో చెప్పుతోంది.విద్యారంగంలోనే కాదు, ఇతర రంగాలలోనూ ఉద్యోగ ఖాళీలు పుష్కలంగా ఉన్నాయి. కేంద్ర సాయుధ పోలీసు దళాలు (సీఏపీఎఫ్)లో 25,487 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రాజస్థాన్‌లో ఎల్‌డీసీ/క్లర్క్ కేడర్--2 లో 10,664 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. బీహార్‌లో 12,199 ఖాళీలు ఉన్నాయి. యూపీలో 60,244 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. తమిళనాడులో 2,255 స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నర్సింగ్ ఉద్యోగాలు ఆశించేవారు పాఠశాల విద్య పూర్తి చేసిన లేదా పట్టభద్రులు అయిన దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారాయి ఉండడం కద్దు.దేశవ్యాప్తంగా 21 ఏఐఐఎమ్ఎస్ (ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో 3,485 మంది అధ్యాపక పోస్టులు ఉండగా 1,731 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒడిషాలోని కేంద్రపారా జిల్లాలో 1,087 డాక్టర్లు, పారా మెడిక్స్ ఉండగా 805 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మన సమాజంలో బ్యాంకు ఉద్యోగాలు ప్రతిష్ఠాత్మకమైనవిగా ఉన్నాయి. వాటి వేతనభత్యాలే అందుకొక కారణం. 12 ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఉద్యోగాల పరిస్థితి ఇలా ఉంది: ఆఫీసర్లు 4,20,599; క్లర్కులు-2,43,817; సబ్ స్టాఫ్-84,092. ఉద్యోగ ఖాళీలు: ఆఫీసర్లు 17,500; క్లర్కులు 12,861; సబ్ స్టాఫ్ 2,206. కలత చెందవద్దు. అంతరంగిక భద్రత, ఆరోగ్య భద్రత, బ్యాంకింగ్ రంగాలలో అంతా సవ్యంగా ఉంది. నిర్దిష్ట విద్య, ఉద్యోగ నైపుణ్యాలు ఉన్న యువతను అగ్రశ్రేణి కంపెనీలతో అనుసంధానించేందుకు ప్రభుత్వ మద్దతు ఉన్న కార్యక్రమం ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ అక్టోబర్ 2024లో ప్రారంభించారు. కంపెనీలకు రెండు విడతలుగా చేసిన 1,65,000 ప్రతిపాదనలలో 20 శాతం మాత్రమే ఆమోదం పొందాయని డిసెంబర్ 2, 2025న ఒక జాతీయ దినపత్రిక వెల్లడించింది. వీరిలో ఐదోవంతు మంది ఇంటర్న్‌షిప్ పూర్తికాకముందే వెళ్లిపోయారని కూడా ఆ పత్రిక పేర్కొంది.అభివృద్ధి చెందుతున్న భారత్‌లో నిరుద్యోగం ఒక సమస్య కాదని విశ్వసిస్తున్నవారు ఈ వ్యాసాన్ని ఇంతటితో చదవడం ఆపివేయవచ్చు. నిరుద్యోగం ఒక తీవ్ర సమస్యగా ఉందని భావిస్తున్నవారు వ్యాసాన్ని పూర్తిగా చదవండి. సత్యాన్ని ఒప్పుకోవాలి. ప్రభుత్వ వ్యవస్థల్లో ఉద్యోగ ఖాళీలు పెద్ద సంఖ్యలో ఉండడం, అవి భర్తీ కాకపోవడం అనేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ పాలన లోనే కాదు, అంతకు ముందు నుంచీ ఉన్నది. దశాబ్దాలుగా ఉన్నది అనేది ఒక చేదు సత్యం. అయితే బీజేపీ పాలనలో సంభవించిన రెండు సంఘటనలతో ఆ పరిస్థితి మరింతగా పెచ్చరిల్లింది.గతం పాపంలా వెంటాడుతోంది సుమా! ఆ రెండు సంఘటనల్లో మొదటిది నల్లధనంపై పోరాటం లేదా నోట్ల రద్దు (డీమానిటైజేషన్). ఇది మానవ తప్పిదమే. స్వయంగా చేసుకున్న తీవ్రగాయమిది. గతంలో నేను వ్యాఖ్యానించినట్టుగా ఈ నోట్ల రద్దు (డీమానిటైజేషన్) కచ్చితమైన అర్థంలో నోట్ల రద్దు కాదు. ఎందుకని? మోదీ సర్కార్ చేసిన నోట్ల రద్దులో ఏ కరెన్సీ నోట్లను చెల్లనివిగా చేయలేదు. అంటే రద్దు చేయలేదు. కరెన్సీ నోట్ల చెలామణి వ్యవస్థ నుంచి వాటిని తీసివేయనూ లేదు. 'పాతనోట్లను తీసుకుని కొత్త నోట్లు ఇచ్చేందుకు' ప్రతిపాదించిన పథకమది. చెలామణిలో ఉన్న కరెన్సీ మొత్తం విలువను పాత స్థాయికి పునరుద్ధరించిన పథకమది. నిజానికి పునరుద్ధరింపబడిన కరెన్సీ విలువ పాత స్థాయికి మించి ఉన్నది. నవంబర్ 4, 2016న చెలామణిలో ఉన్న కరెన్సీ మొత్తం విలువ రూ.17.97 లక్షల కోట్లు కాగా, డిసెంబర్ 2025 తుది రోజుల నాటికి చెలామణిలో ఉన్న కరెన్సీ మొత్తం విలువ రూ.39.24 లక్షల కోట్లు. అందుకు రెట్టింపు కంటే చాలా అధికంగా ఉన్నది. నోట్ల రద్దుతో వాటిల్లిన మహా దుష్ఫలితం వేలాది చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమల మూసివేత. లక్షలాది ఉద్యోగాలు ధ్వంసమయ్యాయి. ఈ వాస్తవాన్ని మోదీ ప్రభుత్వం ఈనాటికీ అంగీకరించడం లేదు అఖిల భారత వ్యాపార మండలి వెల్లడించిన వివరాల ప్రకారం 2016లో 6,25,00,000 చిన్న వ్యాపార సంస్థలు ఉండేవి. వాటిలో 48శాతం గత దశాబ్దంలో మూతపడ్డాయి.రెండో సంఘటన కోవిడ్. ఈ మహమ్మారి కారణంగా 14శాతం సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలు శాశ్వతంగా మూతపడ్డాయని 2022లో ఒక సర్వే వెల్లడించింది. జూలై 2020--ఫిబ్రవరి 2025 మధ్య అంటే కోవిడ్అనంతర కాలంతో కూడా కలుపుకుని మొత్తం 75,000 రిజిస్టర్డ్ ఎమ్ఎస్ఎమ్ఈలు మూతపడ్డాయని ప్రభుత్వ నివేదిక ఒకటి వెల్లడించింది. ఫిబ్రవరి 2022 నాటికి భారత్‌లో 47శాతం ఎమ్ఎస్ఎమ్ఈలు శాశ్వతంగా గానీ లేక తాత్కాలికంగా గానీ మూతపడ్డాయని ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ అంక్టాడ్ (యునైటెడ్ నేషన్స్‌కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ ) అంచనా వేసింది. ఈ అంకెలు అన్నీ ధ్రువీకరింపబడినవి కానప్పటికీ చాలావరకు విశ్వసనీయమైనవేనని ప్రజల అనుభవాలు, ఆర్థిక నిపుణుల పరిశీలనలు నిర్ధారిస్తున్నాయి. సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయం అందిస్తామన్న హామీని ప్రభుత్వం నెరవేర్చలేదు. వాటి పునరుద్ధరణకు ఉదారంగా రుణ సదుపాయమూ కల్పించలేదు. కోవిడ్ మూలంగా మూతపడిన వ్యాపార సంస్థలతో లక్షలాది ఉద్యోగాలకు నష్టం వాటిల్లింది. ఈ ఉద్యోగాలను పునరుద్ధరించారా? కొత్త ఉద్యోగాలను సృష్టించారా? ఈ విషయమై ప్రభుత్వం మౌనం వహిస్తోంది.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో సరఫరా ఆధారిత, భరోసానివ్వని, నిధుల కొరత తీవ్రంగా ఉండే పథకాన్ని ప్రవేశపెట్టారు. దీంతో గ్రామీణ పేదల పరిస్థితి మరింతగా దుర్భరమైపోయింది. అసలే ఉపాధి లేమితో సతమతమవుతున్న గ్రామీణ పేదల బతుకులు కొత్త పథకంతో మరింతగా కుదేలయిపోతున్నాయి. నిరుద్యోగం ఏమీ పెద్ద సమస్య కాదు అనేది ఒక కట్టుకథ, మోసపూరిత వాదన అది. కొత్త ఉపాధి పథకం వీబీ-జీ-రామ్ జీ విషయమై ప్రభుత్వం తనను తాను అభినందించుకుంటుంది కానీ కోట్లాది ప్రజలకు ఉపాధిరాహిత్యమనేది మన ఆర్థిక పురోగతిపై ఒక లజ్జాకరమైన, భయానకమైన మచ్చ.



# పనగారియా సలహాలను పాలకులు పాటిస్తారా?

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆత్మీయంగా అభిమానించే ఆర్థికవేత్త ప్రొఫెసర్ అరవింద్ పనగారియా. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో ఇరువురి మధ్య భావ సమైక్యత ఉన్నది. ప్రొఫెసర్ పనగారియా నీతి ఆయోగ్‌కు మొదటి చైర్మన్ (జనవరి 2015–ఆగస్టు 2017). భారత్ తరపున జీ--20 షెర్పా (2015–17)గా కూడా ఆయన వ్యవహరించారు. ఏప్రిల్ 2023లో నలందా విశ్వవిద్యాలయం ఛాన్సలర్‌గా ఆయన నియమితులయ్యారు. డిసెంబర్ 2023లో 16వ ఆర్థిక సంఘం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం నియమించిన అనేక టాస్క్‌ఫోర్స్‌లకు పనగారియా నేతృత్వం వహించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో పనగారియా సుదీర్ఘకాలం వివిధ పదవులు నిర్వహించడం విశేష ప్రాధాన్యమున్న విషయం. డాక్టర్ పనగారియా కొలంబియా విశ్వవిద్యాలయంలో శాశ్వత ఆచార్యుడు. తన మెంటార్ డాక్టర్ జగదీశ్ భగవతి వలే పనగారియా కూడా స్వేచ్ఛా వాణిజ్యవాది. స్వేచ్ఛా వాణిజ్యం, మూలధన ప్రవాహాలను అనుమతించే బహిరంగ ఆర్థిక వ్యవస్థలను ఎటువంటి మినహాయింపులు లేకుండా ఇరువురూ సమర్థిస్తారు. ఇందుకు వారిపట్ల నాకు ఎంతో గౌరవ భావమున్నది.డాక్టర్ పనగారియా ఇటీవల ఒక వ్యాసంలో ప్రభుత్వాన్ని ఇలా అభినందించారు: '2025వ సంవత్సరం చరిత్రలో ఆర్థిక సంస్కరణల సంవత్సరంగా నిలిచిపోతుంది'. అది నిజం కాదని పనగారియాకు బాగా తెలుసు. 2025లో చాలా స్వల్ప సంస్కరణలు మాత్రమే జరిగాయి. మీడియా కథనాలు, పార్లమెంటరీ చర్చలను పరిశీలిస్తే 2025 సంవత్సరంలో 'ఆర్థిక సంస్కరణలు'గా చెప్పదగినవి ఏవీ అమలు కాలేదని స్పష్టమవుతుంది. వస్తుసేవల పన్ను రేట్ల సరళీకరణ, తగ్గింపు-- జూలై 2017లో చేసిన అసలు పాపానికి ప్రాయశ్చితం చేసుకోవడమే; కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణ కూడా దేశీయ పరిశ్రమల సంరక్షణ చర్యల కింద ఆ సుంకాలను పెద్ద ఎత్తున పెంచడం, అలాగే యాంటీ--డంపింగ్, భద్రతా సుంకాలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాలను సరిదిద్దుకోవడమే; కార్మిక చట్టాలను పటిష్ఠపరచడం ఇప్పటికే బాగా ప్రయోజనం పొందుతున్న పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయమే. నోరు తిరగని పేరు (వీబీ-జీ-రామ్-జీ) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో ప్రవేశపెట్టిన కొత్త ఉపాధి చట్టం ప్రపంచ అతిపెద్ద ఉపాధి--సంక్షేమ పథకాన్ని కూల్చివేసింది. ప్రొఫెసర్ పనగారియా మీద పరిపూర్ణ గౌరవంతోనే గణనీయమైన ఆర్థిక సంస్కరణల సంవత్సరంగా 2025 చరిత్ర కెక్కదని నేను గట్టిగా భావిస్తున్నాను. నిజానికి 2026లో ప్రభుత్వం విధిగా ఆరు చర్యలు చేపట్టాలని పనగారియా సిఫారసు చేశారు. అవి, ఆర్థిక సంస్కరణలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వానికి ఆయన ఇచ్చిన సలహాలు అనడంలో సందేహం లేదు.ఆ ఆరు సిఫారసులు ఏమిటో చూద్దాం: కస్టమ్స్ సుంకాలను వెనక్కి తీసుకోవడం. దిగుమతి సుంకాలను తగ్గించడం లేదా తొలగించాలని పనగారియా నిష్కర్షగా చెప్పారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే దిగుమతులకు వర్తించే సగటు టారిఫ్ రేటును తగ్గించి తీరాలి. ప్రతి సుంకాన్ని నిర్దిష్ట శ్రేణి సరుకుల వాస్తవ పరిమాణం లేదా వాటి వాస్తవ వాణిజ్య విలువ ప్రాతిపదికన లెక్కించాలి. ఈ మేరకు అన్ని సరుకులపై సుంకాన్ని 6.34శాతానికి యూపీఏ ప్రభుత్వమే తగ్గించింది. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఈ సగటు దిగుమతి సుంకం దాదాపు 12 శాతానికి పెరిగింది. అన్ని రకాల దిగుమతులపై ఏకరీతిగా 7శాతం సుంకాన్ని విధించాలని పనగారియా సిఫారసు చేశారు.నాణ్యత నియంత్రణ ఉత్తర్వుల (క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్స్-- క్యూసీఓ) ఉపసంహరణ పూర్తి చేయాలి అన్నది రెండో సిఫారసు. ఇవి దిగుమతులకు సుంకాలేతర అవరోధాలు. అవే నాణ్యతా ప్రమాణాలను భారతీయ ఉత్పత్తులకు కూడా వర్తింపజేస్తే మన ఉత్పత్తులు ఎన్ని నిలుస్తాయి? 2025లో 22 క్యూసీఓలను ఉపసంహరించినందుకు ప్రభుత్వాన్ని పనగారియా అభినందించారు. అయితే ఈ 22 క్యూసీఓలను మొదట ఉపసంహరించింది ఎవరు?; వాణిజ్య ఒప్పందాల గురించి ప్రస్తావిస్తూ 'దిగుమతుల సరళీకరణను మనం స్వతస్సిద్ధంగా ప్రతిఘటిస్తున్నామని' పనగారియా వ్యాఖ్యానించారు. 'మనం' అంటే ఎవరు? ఎన్డీఏ ప్రభుత్వమే కాదూ? రెండు దశాబ్దాల దిగుమతి సరళీకరణ విధానాన్ని వ్యతిరేకించింది. విదేశీ వాణిజ్య విధానాన్ని కఠినం చేసింది. 2018లో సీపీటీపీపీపై సంతకం చేసేందుకు అందిన ఆహ్వానాన్ని ఆమోదించలేదు. 2019లో ఆర్‌సీఈపీ నుంచి ఉపసంహరించుకున్నది. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల పట్ల విముఖత చూపింది; డీజీటీఆర్ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్)ను సంయమనపరచాలని పనగారియా సిఫారసు చేశారు. ప్రపంచ సరుకుల వాణిజ్యంలో భారత్ వాటా కేవలం 2.8 శాతం మాత్రమే. అయినా వివిధ సరుకులపై మన దేశం 250 యాంటీ డంపింగ్ సుంకాలు విధించింది.రూపాయి విలువను అధికం చేయవద్దని పనగారియా సిఫారసు చేశారు. మారకం రేటు చాలా సున్నితమైన అంశం. విదేశీ మారక ద్రవ్యం ప్రవాహం, ద్రవ్యోల్బణం, ద్రవ్యలోటు మొదలైన విషయాలతో అది ప్రభావితమవుతుంది. అధిక విలువ రూపాయి ఎగుమతులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. కనుక రూపాయి విలువ విషయాన్ని మార్కెట్‌కు వదిలివేయడం మంచిది; ఎగుమతుల పర్యవేక్షణకు విధానపరమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. సవాలక్ష నిబంధనలు, ఆదేశాలు, వాణిజ్య మంత్రిత్వ శాఖకు దరఖాస్తుల వ్యవహారం, అనుమతులు సాధించడం మొదలైనవి ఎగుమతులకు ప్రతిబంధకమవుతున్నాయి.16వ ఆర్థిక సంఘం చైర్మన్‌గా అరవింద్ పనగారియా విధాన వైఖరి 2026--27 కేంద్ర బడ్జెట్‌కు కీలకమైనది. రాబోయే కొత్త బడ్జెట్ నుంచి మనం ఏమి ఆశించవచ్చో పనగారియా వ్యాసం సూచిస్తోంది. అలాగే ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం నిర్వహిస్తోన్న తీరు తెన్నుల పట్ల ఆయన అసంతృప్తిని ఆ వ్యాసం వ్యక్తం చేసిందని కూడా భావించవచ్చు. ఆయన సిఫారసులను మోదీ ప్రభుత్వం ఆమోదిస్తే నేను అమితంగా సంతోషిస్తాను. పనగారియాను అభినందిస్తాను. ఆయన సిఫారసుల అమలు తరువాత తీసుకోవల్సిన ఆరు లేదా అరవై చర్యలను సైతం సూచించాలని ఆయనకు విజ్ఞప్తి చేస్తాను. ఒక భద్ర భవిష్యత్తుకు భారత్ ఇంకా చాలా దూరం ప్రయాణించవలసి ఉన్నది. ఇది మనం సదా జ్ఞాపకం ఉంచుకోవల్సిన వాస్తవం.

# పురపోరుపై ఫోకస్..

ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ చైర్మన్ పదవులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు గురిపెట్టారు. ఎన్నికలు జరిగే 12 మున్సిపాలిటీల్లో బలమైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు కసరత్తు చేస్తున్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా మెజార్టీ వార్డులను దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. చైర్మన్ పీఠంపై నజర్ పెట్టి అభ్యర్థులను బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల్లో భారీగా ఖర్చు పెట్టేందుకు సిద్ధవుతున్నారు.

### సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు

మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రానుండటంతో ప్రధాన పార్టీల నేతలు సన్నద్ధం అవుతున్నారు. మున్సిపాలిటీల్లో వార్డుల వారిగా రిజర్వేషన్లను పరిశీలించడంతో పాటు చైర్మన్లకు బలమైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. వార్డు సభ్యులుగా గెలిచిన వారే రిజర్వేషన్లకు అనుగుణంగా చైర్మన్లుగా ఎన్నిక కానుండడంతో ఆయా మున్సిపాలిటీల పరిధిలో పార్టీలో బలమైన నేతలను గుర్తించి పోటీకి సిద్ధం చేస్తున్నారు. చైర్మన్ గిరికి పోటీపడే నేతలు ఎంతైనా ఖర్చు పెట్టేందుకు సిద్ధవుతున్నారు. పరకాల, తొర్రూరు, వర్ధన్నపేట ఈ దఫా జనరల్ కు రిజర్వు అయ్యింది. ఈ మూడు మున్సిపాలిటీలో చైర్మన్ పదవులకు కాంగ్రెస్ పార్టీ నేతల నుంచి పోటీ ఎక్కువగా ఉంది. ఇవే కాకుండా మరిపెడ మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. ఈ నాలుగు మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు పోటీ పడుతున్నారు. ఎలాగైనా చైర్మన్ పీఠం దక్కించుకోవాలని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలను కలుస్తూ ప్రయత్నాలు చేస్తున్నారు. జనగామ, భూపాలపల్లి మున్సిపాలిటీలు బీసీ జనరల్ కు రిజర్వు కాగా, ములుగు, నర్సంపేట్ బీసీ మహిళకు రిజర్వు చేశారు. ఈ మున్సిపాలిటీల పరిధిలోనూ చైర్మన్ పదవులకు పోటీ ఎక్కువగా ఉంది. మహిళలు ఉన్నచోట సీనియర్ నేతలు తమ సతీమణులను బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నారు. మహబూబాబాద్ ఎస్టీ జనరల్, కేసముద్రం ఎస్టీ మహిళకు రిజర్వు అయ్యింది. ఈ మున్సిపాలిటీలో పోటీ కూడా ఎక్కువగానే ఉంది. మహబూబాబాద్ నుంచి ఎమ్మెల్యే సతీమణిని చైర్మన్ పదవికి పోటీకి దించుతున్నట్లు తెలుస్తుంది. స్టేషన్ ఘన్‌పూర్, డోర్నకల్ ఎస్సీ జనరల్ కు రిజర్వు అయ్యింది. ఈ మున్సిపాలిటీల పరిధిలోనూ పోటీ ఎక్కువగానే ఉంది.

### చైర్మన్‌పీఠమే లక్ష్యంగా..

ఉమ్మడి జిల్లాలోని 12 మున్సిపాలిటీల్లో కనీసం 11స్థానాలను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. చైర్మన్ పీఠాలను దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఈ ఎన్నికలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున ఇద్దరు మంత్రులను కూడా ఇన్‌చార్జిలుగా నియమించారు. వీరి ఆధ్వర్యంలోనే అభ్యర్థులను నిర్ణయించడంతో పాటు పోటీకి దించనున్నారు. వార్డుల వారీగా బలబలాలను పరిశీలించడంతో పాటు ఇతర పార్టీలో బలం ఉన్న నేతలను కూడా పార్టీలో చేర్చుకుని టిక్కెట్ ఇస్తామని హామీలు ఇస్తున్నారు. పోటీకి దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వం అధికారంలో ఉండడంతో మున్సిపాలిటీల అభివృద్ధికి భారీగా నిధులు తీసుకువస్తామని ఎమ్మెల్యేలు ప్రకటిస్తున్నారు. హామీలు ఇస్తూనే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు.గతంలో ఉన్న మున్సిపాలిటీలో పట్టును నిలుపుకునేందుకు బీఆర్ఎస్ నేతలు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల ముందే మున్సిపాలిటీలో బలం ఉంటే తమకు కలిసి వస్తుందని భావిస్తున్న నేతలు 12 మున్సిపాలిటీల్లో మెజార్టీ వార్డులను గెలుచుకునే విధంగా బీఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికలను రెండు పార్టీలు సవాల్ గా తీసుకోవడంతో పోరు రసవత్తరంగా మారనుంది. బీజేపీ అన్ని మున్సిపాలిటీల్లో పోటీకి సిద్ధమవుతున్నా కొన్నింటి పరిధిలో బలం లేకపోవడంతో ఇతర పార్టీల నేతలను చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు మాత్రం షెడ్యూల్ కు ముందే అభ్యర్థులను నిర్ణయించేందుకు సిద్ధమవుతున్నారు.

# పుర'పోరు'ను లైట్ తీసుకుంటున్న మంత్రులు..

మున్సిపల్ ఎన్నికలను సగం మంది మంత్రులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. లోక్ సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించి వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటివరకు సగం మంది మంత్రులు మాత్రమే రంగంలోకి దిగారు. ఫీల్డ్‌లోకి వెళ్లి పార్టీ కేడర్‌తో సమావేశాలు నిర్వహించారు. అయితే మిగతా మంత్రులు ఫీల్డ్‌లో వెళ్లేందుకు అయిష్టంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

### హైదరాబాద్ దాటని మంత్రులు!

మేడారంలో ఈనెల 18న కేబినెట్ మీటింగ్ జరిగింది. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి లోక్ సభ నియోజకవర్గాల వారీగా మంత్రులను ఇన్ చార్జిలుగా నియమించారు. ఎలక్షన్ షెడ్యూల్ వచ్చేలోపు క్షేత్ర స్థాయిలో పర్యటించి పార్టీ పరిస్థితులపై రిపోర్ట్ ఇవ్వాలని టార్గెట్ పెట్టారు. మంత్రులు ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలోని లీడర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి, పార్టీ పరిస్థితులు, పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న ఆశావహుల జాబితాను పీసీసీకు అందించాల్సి ఉన్నది. కానీ సగం మంది మంత్రులు ఇప్పటివరకు తమకు అప్పగించిన నియోజకవర్గాల్లో పర్యటించలేదనే విమర్శలు ఉన్నాయి. ఎన్నికల బాధ్యతలు తీసుకునేందుకు కొందరు మంత్రులు అయిష్టంగా ఉన్నారని, అందుకే తమకు అప్పగించిన ఏరియాల్లో పర్యటించడం లేదని




చర్చ జరుగుతున్నది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించని మంత్రులు.. కింది స్థాయి లీడర్లకు ఎలాంటి సంకేతాలు పంపిస్తున్నారని పీసీసీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఇతర పనులతో బిజీగా ఉంటూ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు టైం కుదరపోతే ఇబ్బంది లేదు కానీ.. కొందరు మంత్రులు మాత్రం హైదరాబాద్ లో ఉంటూ కాలయాపన చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

### మంత్రుల పర్యటనపై ఆరా..

ఇప్పటివరకు ఏ మంత్రి ఎక్కడ పర్యటించారు? ఎక్కడ సమన్వయం సమావేశం నిర్వహించారు? ఎందరి అభిప్రాయాలు తీసుకున్నారు? అనే కోణంలో నిఘా వర్గాలు సమాచారం సేకరిస్తున్నాయి. శుక్రవారం వరకు కేవలం సగం మంది మంత్రులు మాత్రమే తమకు అప్పగించిన పార్లమెంట్ నియోజకవర్గాల్లోని లీడర్లతో సమావేశం నిర్వహించినట్లు ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు తెలిసింది. ఇంతవరకు సమన్వయ సమావేశం నిర్వహించని మంత్రులకు పీసీసీ వర్గాలు ఫోన్ చేసి 'షెడ్యూలు వచ్చేలోపు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావహుల జాబితా స్క్రూట్నీ చేయాలి. త్వరగా మీటింగ్ పెట్టి రిపోర్టు ఇవ్వండి'అని రిక్వెస్టు చేస్తున్నట్లు సమాచారం.

### 2న సీఎం, మీనాక్షి నటరాజన్ రివ్యూ..?

విదేశీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి ఒకటో తేదీన హైదరాబాద్ చేరుకోనున్నారు. రెండో తేదీన పార్టీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ తో కలిసి మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నారు. ఆ మీటింగులోనే పార్టీ విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఇన్ చార్జి మంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఫిబ్రవరి మూడు నుంచి వరుసగా ఆరు రోజుల పాటు సీఎం ఎన్నికల ప్రచారం కోసం జిల్లాల్లో పర్యటించేందుకు షెడ్యూలు తయారు చేసుకున్నారు.

# హైరైజ్డ్ బిల్డింగ్స్‌కు కూడా టీడీఆర్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** చెరువులు, నదులు, నాలాల పరిరక్షణతో పాటు ఎఫ్టీఎల్, బఫర్ జోన్, ఎంటీఎల్ పరిధిలోని నిర్మాణాలకు టీడీఆర్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ పరిధిలో హైరైజ్డ్ భవంతుల నిర్మాణంలో కీలక మార్పులు చేసింది. 10 అంతస్తులకు మించడంతో పాటు బిల్టప్ ఏరియాలో 10 శాతం తప్పనిసరిగా ట్రాన్స్‌ఫర్ ఆఫ్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్)ను వినియోగించాల్సిందేనని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో టీడీఆర్ ధరలకు రెక్కలొచ్చాయి. టీడీఆర్ యజమానులకు సైతం డిమాండ్ భారీగా పెరిగింది. ఫలితంగా బిల్డర్లు, డెవలపర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మార్కెట్‌లో టీడీఆర్ రేట్లు మండిపోతున్నాయని, ఈ తరుణంలో టీడీఆర్ తప్పనిసరిగా చేయడంతో ప్రాజెక్టులు చేపట్టలేమని పలువురు బిల్డర్లు వాపోతున్నారు.

**లక్ష చ.అ.కు రూ.247 కోట్లు!**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓ బిల్డర్‌కు లక్ష చదరపు అడుగుల టీడీఆర్ అవసరం ఉంది. సదరు బిల్డర్ ఓ టీడీఆర్ యజమానిని సంప్రదిస్తే టీడీఆర్ రేషియో 55 శాతం నడుస్తోందని, ఆలస్యం చేస్తే మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. టీడీఆర్ చదరపు అడుగు (ఎస్ఎఫ్టీ)కి రూ.45 వేలు ఉంది. ఈ చొప్పున లక్ష ఎస్ఎఫ్టీకి రూ.450 కోట్లు అవుతోంది. దీనిలో 55 శాతం రేషియో అంటే రూ.247 కోట్లు చెల్లించి టీడీఆర్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇంత రేట్లు పెట్టి టీడీఆర్ కొనుగోలు చేసి హైరైజ్డ్ బిల్డింగ్స్ పూర్తిచేసినా ఆశించిన కొనుగోళ్లు లేవని పలువురు బిల్డర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రేటు పెడితే హైదరాబాద్‌లో రెండెకరాల భూమిని కొనుగోలు చేయడానికి అవకాశముందని పలువురు డెవలపర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలో సుమారు 200లకుపై గా హైరైజ్డ్ బిల్డింగ్స్‌కు జీహెచ్ఎంసీ, హెచ్ ఎండీఏ అధికారులు అనుమతులు జారీచే శారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2025 లో 103 హైరైజ్డ్ బిల్డింగ్స్‌కు జీహెచ్ఎంసీ పర్మిషన్ ఇచ్చింది. హెచ్ఎండీఏ పరిధిలో నూ సుమారు 100 వరకు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. హైరైజ్డ్ బిల్డింగ్స్ అంటే 10 అంత-స్తుల జమానా ఎప్పుడో పో యింది. హైరైజ్డ్ బిల్డింగ్స్ అంటేనే 20 అంత స్తుల నుంచి 70 అంతస్తుల వరకు ఉన్నా యి. మాదాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంప ల్లి, కోకాపేట, నార్సింగి, గండిపేట్, బండ్ల గూడ జాగీర్, కూకట్‌పల్లి, ఆల్వాల్, మేడ్చ ల్, ఘట్‌కేసర్, మోకిలా, శంకర్‌పల్లి ప్రాం తాల్లో హైరైజ్డ్ బిల్డింగ్స్ ఎక్కువగా నిర్మిస్తున్నారు. కొనుగోళ్లు తగ్గాయని డెవలపర్లు చెబుతున్నారు. టీడీఆర్ తప్పనిసరి చేయడం తో బిల్డర్లపై అదనపు భారం తప్ప మరొకటి కాదని అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

**భారీగా డిమాండ్..**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎస్ఆర్డీపీ లో భాగంగా ఫ్లైఓవర్లు, అండర్ పాసుల నిర్మాణంలో ఆస్తులు కోల్పోయినవారికి గత ప్రభుత్వం టీడీఆర్ రూపంలో పరిహారం చెల్లించింది. రెండేళ్ల క్రితం టీడీఆర్ 20 శాతానికి ఎవరు కొనుగోలు చేసేవారు కాదు. కానీ ఏడాది కాలంగా టీడీఆర్‌కు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో ఒక్కసారిగా 50 నుంచి 55 శాతానికి పెరిగిపోయింది. దీంతో టీడీఆర్ కొనుగోలు చేయాలంటేనే బిల్డర్లు, డెవలపర్లు బెంబేలెత్తుతున్నారు. అయితే ఈ నెల 16న ప్రభుత్వం టీడీఆర్ జారీచేసే మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం.16 ఇచ్చింది. అయితే చెరువులు, నాలాలు, నదుల్లోని ఆస్తులు, భూములను గుర్తించి టీడీఆర్ ఇవ్వడానికి ఆరునెలల సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అప్పుడైనా టీడీఆర్ రేట్లు తగ్గే అవకాశం ఉంటుందేమో వేచి చూడాల్సిందే.

# బరిలోకి కొత్త ముఖాలు?

**నిజామాబాద్,ఫ్లాష్ ఇండియా :** మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారైనప్పటి నుండి రాజకీయ పార్టీల్లో సందడి నెలకొంది. అనుకూల రిజర్వేషన్లు ఖరారైన ఆశావహులంతా టికెట్ల కోసం హోరాహోరీ ప్రయత్నాల్లో ఉన్నారు. శక్తిమేర పైరవీలు చేస్తున్నారు. రోజురోజుకూ టికెట్లు ఆశించే వారి సంఖ్య పెరుగుతుండటంతో ఎవరికి భరోసా ఇవ్వాలి, టికెట్ ఎవరికివ్వాలో అర్థం కాని పరిస్థితుల్లో నేతలకు తలపోటెక్కుతోంది. మున్సిపల్ పోరులో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడమే ఈజీ నేమో కానీ, అభ్యర్థులను ఎంపిక చేయడం, అసంతృప్తికి తావివ్వకుండా టిక్కెట్లు కేటాయించడం శక్తికి మించిన పని అవుతోందని కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ప్రధాన నేతలు తమ రాష్ట్ర స్థాయి నేతల వద్ద నెత్తి కొట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఒక కార్పొరేషన్ (నిజామాబాద్) మినహా ఆరు మున్సిపాలిటీలున్నాయి. నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ కార్పొరేషన్, ఆర్మూర్, భీమ్‌గల్, బోధన్ మున్సిపాలిటీలు, కామారెడ్డి జిల్లాలో కామారెడ్డితోపాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపాలిటీలున్నాయి. దాదాపు అన్ని చోట్లా ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటమే కాకుండా ఇతర పార్టీల నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారితో ఆ పార్టీ నేతలకు తలనొప్పి ఎక్కువైంది. పట్టుమంటే పాముకు.. విడువు మంటే కప్పకు అన్నచందంగా..బీఆర్ఎస్ హయాంలో దాదాపు కనుమరుగైందన్నట్లు కనిపించిన కాంగ్రెస్ పార్టీలోని చాలా మంది నాయకులు స్వప్రయోజనాలు ఆశించి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎప్పటి నుంచో కష్టకాలంలో కూడా పార్టీని అంటి పెట్టుకున్న వారితో పాటు నిన్న గాక మొన్న పార్టీలోకి చేరిన వారు సైతం టికెట్ల కోసం పోటీ పడుతున్న తీరు కాంగ్రెస్ పార్టీలో నిప్పు పెట్టే పరిస్థితిని కల్పిస్తోంది. పైకి ఫీల్ గుడ్ లా ఉన్నప్పటికీ ఒక్కసారి టికెట్ల కేటాయింపు జరిగితే కాంగ్రెస్ లో అసంతృప్తి జ్వాలలు పాశర్లపూడి బ్లో అవుట్ లా ఉవ్వెత్తున ఎగిసేలా ఉన్నాయనే టాక్ పార్టీలో వినిపిస్తోంది. ఈ పరిస్థితి జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ నగేష్ రెడ్డితో పాటు, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డిలకు కూడా తలపోటులా మారిందని పార్టీ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. వీటికి తోడు పెద్ద నాయకులు ఎవరికి వారే తమకు అనుకూలంగా ఉన్న తమ వర్గానికి చెందిన వారికే టిక్కెట్లిప్పించేందుకు ఫిక్స్ అయ్యారనే వార్తలు వినిపిస్తున్నాయి. పైకి సర్వే ఆధారంగానే టికెట్లు కేటాయిస్తామని రాష్ట్ర నాయకత్వం చెపుతున్నా, చివరకు సర్వే రిపోర్టలన్నీ పక్కన పెట్టి అనుకున్న వారికే, తమ వర్గం వారికే టికెట్లు ఇస్తారని, అదే జరిగితే జిల్లా కాంగ్రెస్ లో ఎన్నికలకు ముందే పెద్ద యుద్ధం జరుగుతుందని కొందరు నాయకులు పైకి బాహాటంగా చెప్పుకోవడం గమనార్హం.

**ఆర్మూర్ లో కొత్తవారికీ, పాత వారికీ మధ్య పోటీ..**

ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ల గొడవ తారా స్థాయికి చేరే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ చైర్మన్ పదవిని ఆశించే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం, ఎవరికి వారే రాష్ట్ర స్థాయి నాయకుల ద్వారా టికెట్ల కోసం పైరవీలు చేస్తుండటంతో పార్టీని కష్టకాలంలో కూడా అంటిపెట్టుకుని ఉన్న నేతలు ఆత్మరక్షణలో ధోరణిలో పడ్డారు. టికెట్లు తమకు దక్కుతాయో లేవోననే సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. టికెట్ల పోటీలో వెనక బడిపోతే ఏం చేయాలనే విషయంలో ఇప్పుడే బయటపడక పోవడమే మంచిదని సైలెంట్ గా ఉంటున్నట్లు చెప్పుకుంటున్నారు. ఆర్మూర్ లో బీజేపీ, బీఆర్ఎస్ కూడా చాలా బలంగా ఉంది. ఈ రెండు పార్టీలతో కాంగ్రెస్ పార్టీకి పోటీ తప్పే పరిస్థితి లేదు. దీనికి తోడు పార్టీలో అంతర్గత పోరు, అసంతృప్తి జ్వాలలు తోడైతే ఆర్మూర్ మున్సిపాలిటీని చేజేతులా చేజార్చుకునే పరిస్థితి కూడా ఉండొచ్చనే అభిప్రా-యాలు వినిపిస్తున్నాయి.

**బీజేపీ లో టిక్కెట్ల కోసం పోటీ..**

నిజామాబాద్ కార్పొరేషన్ లో కూడా బీజేపీలో టికెట్ల కోసం పోటీ ఎక్కువైంది. కిందటి సారి తృటిలో చేజారిన మేయర్ పీఠాన్ని ఈ సారి ఆరునూరైనా దక్కించుకునేందుకు బీజేపీ కృత నిశ్చయంతో ఉంది. అందుకోసం ఎంపీ అర్వింద్ ధర్మపురి చేయాల్సిన వ్యూహరచన అంతా చేస్తున్నారు. కిందటిసారి బీజేపీ టికెట్ పై గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కొందరు తిరిగి బీజేపీలో చేరారు. వారు ఈసారి కూడా బీజేపీ టికెట్ ఆశిస్తున్నారు. పార్టీ టికెట్ మీద గెలిచి పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికి మళ్లీ పార్టీలో చేరి టికెట్లు ఆశిస్తుండటం మిగతా వారికి మింగుడు పడటం లేదు. టికెట్ల కేటాయింపు విషయంలో బీజేపీ లో అసంతృప్తికి తావివ్వకుండా ఎంపీ అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణలు ఎలా ముందుకెళతారోననే ఆసక్తి నెలకొంది. అవసరమైతే ముస్లింలకు కూడా టికెట్లు కేటాయిస్తామని ఎంపీ అర్వింద్ ధర్మపురి ఇటీవల ప్రకటించడం ఆయన రాజకీయ దూరదృష్టికి నిదర్శనమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్లాన్ ప్రకారమే సింగరేణిపై తప్పుడు రాతలు

## ‘సింగరేణి’ ఉద్యోగుల ఆత్మస్థైర్యం దెబ్బతీసే కట్టుకథలు..




**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాష్ట్రానికి ఆత్మగా ఉన్న సింగరేణిపై వస్తున్న కొన్ని కట్టుకథలు, రాతలు అంతిమంగా 42 వేల మంది పర్మినెంట్, 30 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ప్రజా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెట్టుబడుల పేరుతో ఒక పత్రిక రాసిన విషపు కథనంతో వివాదం మొదలైందని తెలిపారు. కట్టుకథలు, ఊహాగానాలతో రోజుకో కథ వండివారుస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆ వార్తలను చూస్తుంటే.. ఎవరో దోపిడీదారు కోసమో లేదా ఎవరి ప్రయోజనాల కోసమో ఈ కథనాలు వస్తున్నాయని అనిపిస్తోందని అన్నారు.

**‘సింగరేణి’ అటానమస్ సంస్థ అని గుర్తిస్తే బెటర్..**

కొంతమందికి లబ్ధి చేకూర్చేందుకే సింగరేణిలో ‘సైట్ విజిట్’ అనే నిబంధన పెట్టారని ఊహించుకుని కథనాలు రాశారని ఆయన మండిపడ్డారు. అనుకున్న వ్యక్తులకు టెండర్లు ఇచ్చేందుకు నిబంధనలు మార్చారంటూ పక్కాగా కథలు అల్లారని చెప్పారు. సైట్ విజిట్ అనేది ఏదో తనకే మేలు జరిగేందుకే పెట్టారని కథనాలు రాయడాన్ని ఆయన ఆక్షేపించారు. సింగరేణి అనేది ఒక అటానమస్, ఇండిపెండెంట్ సంస్థ అని గుర్తు చేశారు. గత 105 ఏళ్లుగా సింగరేణి బోర్డు కొనసాగుతోందని, అసలు సింగరేణి నిర్ణయాలు మంత్రి దగ్గరకు రానే రావని స్పష్టం చేశారు. అయినా, ఆరోపణలు వచ్చిన మరుక్షణమే టెండర్లు రద్దు చేయాలని ఆదేశించానని భట్టి విక్రమార్క అన్నారు.

**సైట్ విజిట్ నిబంధనపై దుష్ప్రచారం..**

ఇక సింగరేణి టెండర్ల విషయంలో హరీశ్ రావు లేఖ రాయడం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఎంక్వైరీకి ఆదేశించడం మంచి పరిణామమేనని భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంలో కిషన్ రెడ్డి నిర్ణయాన్ని తాను ఆహ్వానిస్తున్నానని తెలిపారు. సైట్ విజిట్ అనేది ఎక్కడా లేని నిబంధన అన్నట్లుగా ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారని, కానీ కోల్ ఇండియా 2018లోనే టెండర్ డాక్యుమెంట్లు పంపిందని భట్టి గుర్తు చేశారు. సైట్ విజిట్ తప్పనిసరి అని CMPDI డాక్యుమెంట్‌లోనే ఉందని మీడియా ప్రతినిధులకు మార్క్ చేసి చూపించారు. 2021లోనూ కోల్ ఇండియా మరో డాక్యుమెంట్ పంపిందని, కానీ ఆ సమయంలో తమ ప్రభుత్వం అధికారంలో లేదని చెప్పారు. గతంలో గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ టెండర్లలో, రైల్వేస్‌కు చెందిన ‘రైట్స్’ టెండర్లలో, హిందుస్థాన్ కాపర్స్ సంస్థ టెండర్లలో సైట్ విజిట్ నిబంధన ఉందని తెలిపారు. చివరగా నవరత్న కంపెనీ రీసెంట్‌గా ఇచ్చిన టెండర్లలోనూ సైట్ విజిట్ ఉందో లేదో తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. కేంద్రం ఆధీనంలోని NMDC కూడా 2021లో బిడ్డర్లు సైట్ విజిట్ సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలని నిబంధన పెట్టిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

**అందుకే టెండర్లను రద్దు చేయాలని చెప్పా...**

దేశంలోని చాలా కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సైట్ విజిట్ నిబంధనలు పక్కాగా అమలు చేస్తున్నాయని, తాము చేస్తే తప్పేముందని భట్టి విక్రమార్క నిలదీశారు. కానీ సైట్ విజిట్ అనే నిబంధన దేశంలో ఎక్కడా లేనట్లుగా దుష్ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్లు రద్దు చేయకపోతే ప్రజల్లో అపోహలు పెరుగుతాయని భావించి వెంటనే రద్దు చేయాలని చెప్పానని, ఆరోపణలు చేసిన వారు ఇప్పటికైనా తప్పు గ్రహించి తమ వ్యాఖ్యలను సరిచేసుకుంటారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి టెండర్లపై తాము విచారణకు సిద్ధమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ఆయన ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సింగరేణి టెండర్లపై వస్తున్న ఆరోపణలను ఎదుర్కోవడానికి సిద్ధమని, 2014 నుంచి నిర్వహించిన టెండర్లపై విచారణ చేయిద్దామని హరీశ్ రావుకు సవాల్ విసిరారు. టెండర్లపై సమగ్ర విచారణ కావాలంటే హరీశ్ రావు తనకే నేరుగా లేఖ రాయవచ్చని ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా నుంచి రాగానే విచారణ కోరుతామని స్పష్టం చేశారు.

**చేసేదంతా మీ వాళ్లే.. మాపై లేఖలా హరీశ్..!**

దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లై చేసే పరిస్థితి లేదని, కానీ, 2022 నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానాన్ని మార్చారని ఆరోపించారు. సింగరేణిలో 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలో, 5 తమ ప్రభుత్వ హయాంలో జరిగాయన్నారు. సోదా కన్‌స్ట్రక్షన్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ బీఆర్ఎస్ నేత కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడు సృజన్ రెడ్డిది అని తెలిపారు. ఆ కంపెనీ ఎండీ ఆయన కూతురు దీప్తి రెడ్డి అని పేర్కొన్నారు. ఇందులో అంతా హరీశ్ రావు పార్టీకి చెందిన వాళ్లే ఉంటే, మాపై లేఖలు రాయడం ఏంటని భట్టి ప్రశ్నించారు.

**సింగరేణి బొగ్గు బావులపై ఏ గద్దనూ వాలనివ్వను..**

వాస్తవాలు తెలుసుకోకుండా అడ్డగోలుగా ఏది పడితే అది రాస్తే సాగదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హెచ్చరించారు. తాను రాజకీయాల్లోకి ఆస్తులు సంపాదించుకునేందుకు రాలేదని, సమాజంలో మార్పు కోసమే వచ్చానని అన్నారు. తాను చేపట్టిన పాదయాత్ర సమయంలో కూడా సింగరేణి కోసం పోరాడానని గుర్తు చేశారు. సింగరేణిపై ఏ గద్దనూ వాలనివ్వనని.. బొగ్గు బావులు తెలంగాణకు ఎంత అవసరమో తనకు తెలుసని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

**ఏ తప్పు చేయకపోతే కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు భయపడుతున్నారు?: జూపల్లి**

అధికారంలో ఉండగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కేటీఆర్, హరీశ్ రావు ఇప్పుడు తగదునమ్మా అంటూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్ ఇచ్చారు. ఇవాళ ప్రజాభవన్‌లో మీడియాతో మాట్లాడిన జూపల్లి.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమను రాజకీయ కక్షతో వేధిస్తున్నదని కేటీఆర్, హరీశ్ రావు మాట్లాడుతున్నారని మీపై నిజంగానే కక్ష సాధింపే చేయాల్సి వస్తే మరో సెక్షన్ కింద నోటీసులు ఇచ్చి అరెస్టు చేసేవారు కదా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మిమ్మల్ని కేవలం సీఆర్ పీసీ 160 కింద సాక్షులుగా మాత్రమే నోటీసులు ఇచ్చారని నిందితులుగా పిలవలేదన్నారు. నిజంగానే ఫోన్ ట్యాపింగ్‌లో మీరు ఎలాంటి తప్పు చేయకుంటే ఎందుకు భయపడుతున్నారన్నారని నిలదీశారు. అధికారంలో ఉండగా చేయాల్సిందంతా చేసి ఇప్పుడు దిగజారి మాట్లాడితే చెల్లుబాటు కాదన్నారు. బీఆర్ఎస్ నేతల తీరు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటా అన్నచందంగా ఉందని ఎద్దేవా చేశారు.

**చట్టానికి ఎవరూ అతీతులు కాదు:**

నేను ఎంతో మంది ముఖ్యమంత్రులతో పని చేశానని వారి హాయంలో వినబడని ఫోన్ ట్యాపింగ్ అంశం బీఆర్ఎస్ హయాంలోనే ఎందుకు తెరపైకి వచ్చిందని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. గతంలో తమ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి, బూరనర్సయ్య గౌడ్ వంటి వారు మాట్లాడారని చివరకు మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సైతం తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించించారన్నరు. గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ జరగకపోతే ప్రభాకర్ రావు అందుబాటులో లేకుండా విదేశాల్లో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు అంతా చట్టప్రకారం జరుగుతోందన్నారు. చట్టం త ప్రకారం తాను చేసుకుంటూ పోతోందని చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరు పాత్రధారులు? ఎవరు సూత్రధారులు అన్నది తెలుసుకోవడం కోసమే విచారణ జరుగుతోందన్నారు. మీరు ఎన్ని అవినీతి, అప్రజాస్వామిక చర్యలు చేసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లుగా ఉండాలా? ప్రభుత్వం విచారణ జరిపించవద్దా అని నిలదీశారు.

# నెక్స్ట్ కవితకు నోటీసులు?

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. బీఆర్ఎస్‌లోని అగ్రనేతలకు వరుసగా నోటీసులు ఇస్తున్న దర్యాప్తు బృందం ఈ క్రమంలో తదుపరి నోటీసులు ఎవరికి ఇవ్వబోతోందనే సస్పెన్స్ అందరిలో వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సిట్ విచారించబోతున్నట్లు తెలుస్తోంది. కవితతో పాటు ఆమె భర్త అనిల్ కుమార్, బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ సంతోశ్ రావుకు నోటీసులు ఇచ్చేందుకు సిట్ సిద్ధమైందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా జరుగుతోంది. అతి త్వరలోనే వీరికి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆఖర్లో కేసీఆర్!**

సుదీర్ఘంగా కొనసాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో తాజాగా ఊహించని మలుపులు నమోదు అవుతున్నాయి. హరీశ్ రావు, కేటీఆర్‌ను బ్యాక్ టు బ్యాక్ ప్రశ్నించి వారి స్టేట్ మెంట్ రికార్డు చేసుకుంది. తాజాగా కవిత నుంచి స్టేట్ మెంట్ తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తన భర్త ఫోన్లను ట్యాప్ చేశారని కవిత గతంలో అనేక సందర్భాల్లో ఆరోపణలు చేశారు. అయితే ఈ కేసులో వరుసగా కేసీఆర్ కుటుంబ సభ్యులకు సిట్ నోటీసులు ఇస్తున్న నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన కేసీఆర్ కుటుంబ సభ్యులనంతా ప్రశ్నించాక ఆఖర్లో కేసీఆర్ ను విచారణకు పిలిచే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

# హైదరాబాద్ లోన్ డేంజర్ బెల్స్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు అనేక ప్రముఖ నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా పెరుగుతుంది. దీంతో గాలి నాణ్యత తీవ్రంగా పడుతుండటంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ మహా నగరంలో కూడా వాయు కాలుష్యం కోరలు చాస్తోంది. గత కొన్ని రోజులుగా గాలి నాణ్యత లో తీవ్ర హెచ్చుతగ్గులు నమోదవుతుండగా.. శనివారం తెల్లవారుజామున సికింద్రాబాద్ పరిధిలో గాలి నాణ్యత సూచీ 240కి చేరుకుంది. ఇది ఆరోగ్యానికి హానికరమైన స్థాయిగా పరిగణించబడుతుంది. సాధారణంగా రెండంకెల సంఖ్యలో ఉండాల్సిన ఈ సూచీ, శీతాకాలపు పొగమంచు, కాలుష్య కారకాల వల్ల భారీగా పెరిగింది. నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీ నుండి వెలువడే పొగ, నిర్మాణ పనుల వల్ల గాలిలో కలిసే ధూళి కణాలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం వంటివి కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణాలుగా అధికారులు గుర్తించారు. దీనికి తోడు శీతాకాలంలో వీచే చల్లటి గాలి, పొగమంచు కాలుష్య కారకాలను భూమికి దగ్గరగా ఉండటం వల్ల గాలి నాణ్యత మరింత క్షీణిస్తోంది. అయితే, గత 15 రోజులతో పోలిస్తే కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత స్వల్పంగా మెరుగుపడినట్టు గణాంకాలు చూపిస్తున్నాయి.

**వైద్యుల హెచ్చరికలు - జాగ్రత్తలు**

నగరంలో గాలి నాణ్యత పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా, సైనసైటిస్, అలర్జీలతో బాధపడేవారు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు తెల్లవారుజామున మరియు రాత్రి వేళల్లో బయట తిరగకపోవడమే మంచిదని, వీలైనంత వరకు బహిరంగ వ్యాయామాలను పరిమితం చేసుకోవాలని వైద్య నిపుణులు కోరుతున్నారు.

# మెప్మా ఉద్యోగులకు హాఫ్ శాలరీ..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే సెర్ప్, పట్టణాల్లో పనిచేసే మెప్మా.. ఈ రెండు సంస్థల విధులు ఒకేలా ఉంటాయి. సెర్ప్‌కు ఇచ్చే ఉత్తర్వులే మెప్మాకు వర్తిస్తాయని ప్రభుత్వం చెబుతున్నది. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మెప్మా ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. మెప్మా పేరుతో ప్రత్యేక ఉత్తర్వులు లేవనే సాకుతో పది నెలలుగా ఉద్యోగులకు కేవలం సగం వేతనాలే చెల్లిస్తున్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా జీతాల్లో కోత విధిస్తుండడంతో సుమారు 280 మందికి పైగా అధికారులు, ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**కమిటీ వేసినా..**

మెప్మాలోని 378 మంది ఉద్యోగులకు పే స్కేల్ ఫిక్సేషన్ కోసం చర్యలు తీసుకోవాలని ఆగస్టు 2023లో అప్పటి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతోపాటు ఉద్యోగుల విద్యార్హతలు, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాతనే పే స్కేల్ ఫిక్సేషన్‌కు చర్యలు తీసుకోవాలని నవంబర్ 2024లో అప్పటి పురపాలకశాఖ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ ఉత్తర్వులు జారీచేశారు. అయినా పే స్కేల్ ఫిక్సేషన్‌కు సంబంధించిన పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ప్రస్తుతం అయితే 280 మందికి పే స్కేల్ ఫిక్సేషన్ చేయాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ సమస్య పరిష్కారానికి పురపాలకశాఖ కార్యదర్శి టీకే.శ్రీదేవి ముగ్గురు అధికారులతో ఓ కమిటీని నియమించారు. అయినా ఎలాంటి ఫలితంలేదని ఉద్యోగులు వాపోతున్నారు.

**ఆర్థిక ఇబ్బందులు..**

మెప్మా ఉద్యోగులకు ఏప్రిల్ 2025 నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు జారీచేయకుండానే సగం వేతనంతో సరిపెడుతున్నారు. దీంతో ఈఎంఐలు, పిల్లల స్కూల్, కాలేజీల ఫీజులు చెల్లించలేకపోతున్నామని ఉద్యోగులు వాపోతున్నారు. మరోవైపు ఈనెల 25 తర్వాత ఎప్పుడైనా మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశముంది. దీంతో ఎన్నికల కోడ్ పేరుతో మరింత ఆలస్యమవుతుందేమోనని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలకశాఖ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ప్రత్యేక స్టార్టప్‌లకు కేంద్రంగానే ‘టీ హబ్’

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** టీ-హబ్ లక్ష్యాన్ని నీరుగార్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, దేశంలోనే ఆధునాతన ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా నిలిచిన ఈ కేంద్రంలోకి అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను షిఫ్ట్ చేయబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాతో పాటు ప్రధాన పత్రికల్లో వార్తా కథనాలుగా వచ్చాయి. అందుకు సంబంధించి ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసింది. అయితే, ప్రజల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో తాజాగా ఆ నిర్ణయంపై సర్కారు వెనక్కి తగ్గింది. ఈ మేరకు ప్రస్తుతం అమెరికా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ రామకృష్ణా రావుకు ఫోన్ చేసి కీలక ఆదేశాలు జారీ చేశారు. టీ-హబ్‌ను ప్రభుత్వ ఆఫీసుల కోసం వాడకూడదని ఆయన సీఎస్ రామకృష్ణా రావుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ప్రతిష్టాత్మక స్టార్టప్ ఇంక్యుబేటర్ ‘టీ-హబ్’ కేవలం న్యూ ఇన్నోవేషన్స్, ప్రత్యేక స్టార్టప్‌లకు కేంద్రంగా మాత్రమే ఉండాలని సీఎస్‌కు దిశానిర్దేశం చేశారు. టీ-హబ్ అనేది ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన స్టార్టప్ హబ్ అని, ప్రభుత్వ కార్యాలయాల తరలింపు వల్ల దాని ప్రాధాన్యత, పనితీరు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలకు, స్టార్టప్ నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఆ ప్రాంగణం పూర్తిగా వారి కార్యకలాపాలకే కేటాయించాలని చెప్పినట్లుగా తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.1000 కోట్ల స్టార్టప్ ఫండ్‌ను ప్రకటించింది. 2034 నాటికి హైదరాబాద్ నుంచి కనీసం 100 యూనికార్న్ కంపెనీలు రావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోంది.

# షోరూంలోనే శాశ్వత రిజిస్ట్రేషన్

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** కొత్త వాహనాలు కొనేవారికి కొత్త సంవత్సరంలో బిగ్ రిలీఫ్ లభించింది. వాహనాల రిజిస్ట్రేషన్స్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నేటి నుండి వాహనాల షో రూంల (డీలర్ల) వద్ద నుండే వాహన శాశ్వత రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. రవాణా శాఖ లో నేటి నుండి మరిన్ని సంస్కరణలు అమలుకానున్నాయని ఆర్టీఏ అధికారులు తెలిపారు. ఇకపై కొత్తగా వాహనం కొన్న వాహనదారుడు రిజిస్టేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లనవసరం లేదు.. ఎక్కడ వాహనం కొంటే అక్కడ షో రూమ్ ల వద్దనే వాహన శాశ్వత రిజిస్ట్రేషన్ చేయనున్నారు. రవాణా శాఖలో అన్ని రకాల సేవలు ఆన్లైన్ లోనే చేసే విధంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం సారథి లో చేరిందని దీని ద్వారా రవాణా సేవలు సౌకర్యాలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయని తెలిపారు. రవాణా శాఖ ఈవీ పాలసీ, స్క్రాప్ పాలసీ, తీసుకొచ్చింది..



రవాణా శాఖ అనేక సంస్కరణలు తీసుకొచ్చి రవాణా సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తెచ్చింది.. ప్రజలంతా సహకరించాలని కోరుతున్నానని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈ విధానం ప్రకారం అధీకృత డీలర్ శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తారు. ఇన్వాయిస్, ఫారం- 21, ఫారం- 22, బీమా, చిరునామా రు జువు, వాహన ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు. రవాణా శాఖ అధికారి పరిశీలించి రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయిస్తారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నేరుగా స్పీడ్‌పోస్ట్ ద్వారా వాహన యజమానికి పంపిస్తారు. ఈ సౌకర్యం బైక్‌లు, కార్లకే వర్తిస్తుందని, వాణిజ్య(ట్రాన్స్‌పోర్ట్) వాహనాలకు వర్తించదని తెలిపారు.

# మిర్యాలగూడలో ఓట్ల గందరగోళం..

## భార్యకు ఒకచోట భర్తకు మరోచోట

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా అధికారుల తప్పిదాల వలన ఓటర్లకు తిప్పలు తప్పడం లేదు. పకడ్బందీగా ఎన్నికల ఓటర్ల లిస్టులను ప్రచురించడంలో అధికార యంత్రంగం విఫలమైందనే ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే , ఎం.పి ఎన్నికలలో ఒకే వార్డులలో ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు నేడు తమ ఓట్లు ఎక్కడ ఉన్నాయో వెతుక్కునే పనిలో నిమగ్నమవుతున్నారు. అంతేకాదు వెతుకొని తమ వార్డులోనే ఓటు ఉండాలని ఫిర్యాదు చేస్తూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.



**మిర్యాలగూడలో ఓట్ల గందరగోళం**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల పరిధిలో సుమారు 93 వేల ఓటర్లు ఉన్నారు. అయితే ఆయా వార్డులలో ఉన్న ఓటర్లు పరిస్థితి గందరగోళంగా మారింది. గతంలో ఎన్నో ఎన్నికల లో ఏ వార్డులో ఓట్లు ఉన్నాయో అదే వార్డుల లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బూత్ ల లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కానీ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల లో అధికారులు ప్రచురించిన ఓటర్ లిస్ట్ తో ఓటర్లు అవాక్కవుతున్నారు. ఓటు ట్రాన్స్ ఫర్ పెట్టుకొక పోయిన ఓట్లు ఇతర వార్డులకు తరలించారని తెలుస్తోంది. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 48 వార్డులలో బారీగా ఓట్ల తరలింపు జరిగిందని అయా వార్డుల లో నాయకులు వాపోతున్నారు.ఒక్కో వార్డులో సుమారు 40 నుంచి 50 మంది ఓట్లు గల్లంతైయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. గెలుపు పై ఎన్నో ఆశలు పెట్టుకున్న అభ్యర్థులు తమకు చెందిన ఓట్లు వేరే వార్డుల లో వచ్చాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు పట్టణం లోని రాంనగర్ , తాళ్లగడ్డ, చైతన్య నగర్ లలో 3 వార్డు లో ఉన్న ఓట్లు 34 వార్డుకు , 2 వ వార్డులో ఉన్న ఓట్లు మూడవ వార్డులకు తరలింపు జరిగినట్లు ప్రజలు వాపోతున్నారు. కొన్ని వారుధల లో గతంలో తక్కువ ఓట్లు ప్రస్తుతం ఎక్కవ ఓటర్లను చేర్చారని తెలుస్తోంది. ఇందిరమ్మ కాలనీ లో 6 వార్డులో గతంలో 2600 ఓట్లు ఉండగా సుమారు 3 వేల ఓట్లకు పెరిగింది. అయితే ఇక్కడకు కూడా ఇతర వార్డులలో ఓట్లను చెర్చారని విమర్శలు వస్తున్నాయి.

**భార్యకు ఒక్కచోట భర్తకు ఒక్కచోట :**

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ లిస్ట్ లో విచిత్ర పరిస్థితి నెలకొంటుంది. మున్సిపల్ అధికారులు విడుదల చేసిన ఓటర్ లిస్ట్ లో తప్పుల తడకలు చోటుచేసుకున్నాయి. దీనివల్ల భార్యలకు ఒక వార్డులో ఓటు ఉంటే భర్తలకు మరో వార్డులో ఓటు ఉన్నది. వీరు గత ఎన్నికల్లో ఒకే వార్డులో ఓటు హక్కును వినియోగించుకున్న నేడు తారుమారు అయ్యాయి. భార్య , భర్తల ఓట్లే కాకుండా కుటుంబ సభ్యుల ఓట్లు కూడా తారుమారు కావడం పెద్ద సమస్యగా మారింది. ఉదాహరణకు పట్టణంలోని 3 వార్డులో మంగా నిరంజన్ కుటుంబంలో 4 ఓట్లు ఉన్నాయి. వీరిలో భార్య ఓటు ఇక్కడే ఉండగా భర్త ఓటు 34 వార్డులో ప్రత్యక్షమైంది. దీంతో ఓటర్ లిస్ట్ చూసి అవాక్కయ్యాడు. ఇదే వార్డులో ఉబ్బపల్లి కరుణాకర్ ఓటు 34కు తరలింపు జరిగింది

**ఓటు తారుమారు పై భారీగా ఫిర్యాదులు..**


ఓట్ల తారుమారు పై పట్టణంలో పలు వార్డులలో ఓటర్లు అధికారులకు బారీగా ఫిర్యాదు చేస్తున్నారు. మున్సిపాలిటీ , సబ్ కలెక్టర్ , తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ వినతిపత్రాలు పట్టుకొని ప్రదిక్షణాలు చేస్తున్నారు. తాము నివాసం ఉండే ఓట్లు మరోచోటుకు ఎలా తరలించారని ప్రశ్నిస్తున్నారు. బాధితులే కాకుండా ఎన్నికల్లో పోటీ చేసే అశావాహులు సైతం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

**అధికారుల తప్పిదం వల్లనే ఈ దుస్థితి: మంగా నిరంజన్, 3 వార్డు**

అధికారుల తప్పిదం వల్లే ఓట్లు తారుమారు అయ్యాయి. నేను ఇదే వార్డులో స్థిర నివాసం ఉంటున్నాను. అయినప్పటికీ నా ఓటు 34 వార్డుకు తరలింపు అయింది. ఓటర్ లిస్ట్ తుది గడువుకు ముందు దరఖాస్తు చేసిన ఫలితం లేకపోవడంతో మున్సిపల్ , తహసీల్దార్ , సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశాను.

# ఒకే నెంబర్ ప్లేట్ తో నాలుగు బైకులు..

- ఒకే నెంబర్ ప్లేట్ తో నాలుగు బైకులు
- చలాన్లు మాత్రం ఒక్కరికే
- బైక్ ఓనర్ బేగరి గోపాల్ షాక్



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ లో ఒకే నెంబర్ ప్లేట్ తో నాలుగు బైకులు రోడ్లపై ప్రయాణిస్తున్న విషయం తెలిసి ట్రాఫిక్ పోలీసులు విస్మయానికి గురయ్యారు. TS34C1858 నెంబర్ ప్లేట్ తో నాలుగు బైకులు ఉన్నాయి. చలాన్స్ మాత్రం ఒక్కరి పేరు మీద మాత్రమే పడుతున్నాయి. ఈ క్రమంలో హెల్మెట్ లేకుండా బైక్ పై వెళ్తున్న ఓ వ్యక్తిని ఆపి చలాన్ వేశారు ట్రాఫిక్ పోలీసులు. ఆ చలాన్ ఆ నెంబర్ ప్లేట్ ఉన్న బైక్ ఓనర్ బేగరి గోపాల్ కు చేరడంతో షాక్ కు గురయ్యాడు. అప్పటికే తన బైక్ పై పలు చలాన్లు ఉండడంతో ఆశ్చర్యపోయాడు.వెంటనే అప్రమత్తమైన గోపాల్ చలాన్లు పడ్డ బైక్ ఫోటోలు చూసి ఆ వాహనాలు తనవి కాదని గోపాల్ ట్రాఫిక్ పోలీసులకు తెలియజేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు ఒకే నెంబర్ ప్లేట్ తో నాలుగు బైకులు ఉన్నట్లు గుర్తించారు. బాధితుడి బైక్ BHEL లో ఉండగా.. అదే నెంబర్ ప్లేట్ తో తిరుగుతున్న వాహనాలు వికారాబాద్, సంగారెడ్డి, బేగంపేట లో ఉన్నట్లు గుర్తించారు. నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేసి నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను కోరాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# యువతకు క్రీడలు - విద్య రెండు కళ్లు



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** వేములపల్లి మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ క్రీడా సంబరాలు నిర్వహించడం జరిగింది. నెహ్రూ యువ కేంద్రం (NYK), కేంద్ర యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వేములపల్లి శ్రీరామ్ యూత్ క్లబ్ సహకారంతో తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహంగా ముగిశాయి. కబడ్డీ షటిల్,టగ్ ఆఫ్ వార్, మరియు రన్నింగ్ వంటి పోటీలలో గ్రామీణ ప్రాంత యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు నూకల నరసింహారెడ్డి మరియు వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

**క్రీడలతోనే పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం: నూకల నరసింహారెడ్డి**

ఈ సందర్భంగా నూకల నరసింహారెడ్డి మాట్లాడుతూలి , విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. “నేటి పోటీ ప్రపంచంలో విద్య ఎంత ముఖ్యమో, శారీరక దృఢత్వం కోసం క్రీడలు అంతే అవసరం. క్రీడలు మనలో క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను మరియు ఓటమిని కూడా హుందాగా స్వీకరించే తత్వాన్ని పెంచుతాయి,” అని ఆయన పేర్కొన్నారు.సర్పంచ్ పుట్టల సందీప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంలో నెహ్రూ యువ కేంద్రం చేస్తున్న కృషిని అభినందించారు. క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు ఒక గొప్ప మార్గమని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ సమీ,NYK మాజీ వాలంటీర్ నేరెళ్ల అజయ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లు మరియు విద్యార్థులు తదితరులు ఈ యొక్క కార్యక్రమం పాల్గొనడం జరిగింది.

# ఆరోగ్య జీవన విధానమే ప్రకృతి వైద్యం..

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** ఆరోగ్య జీవన విధానమే ప్రకృతి వైద్యం అని నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరసింహారావు నేత అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆయుష్ శాఖకార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నేచర్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ జీవన అలవాట్లను పెంపొందించడమే కాక నిత్య యోగ సాధన వ్యాయామం అలవాటు చేసుకోవడం ద్వారా ఆనందంగా ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు.యోగా ప్రాణాయామాల ద్వారా శారీరక మానసిక దృఢత్వం మెరుగవుతుందని,మసాజ్ తెరఫీ ద్వారా శరీరానికి రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుందని అన్నారు.ప్రతిరోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు.ఒత్తిడి, రక్తపోటు,ఉ



బకాయం,షుగర్, వంటి జీవనశైలి వ్యాధులను నిర్మూలించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ నగేష్,ఆయుష్ శాఖ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుహాసిని,ఆర్ఎంవోలు రజిని,కిరణ్, తులసి,మహేష్, స్వప్న,ఎన్ఆర్హెచ్ఎం డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి,డాక్టర్లు యశస్విని,రుచిత హౌస్ సర్జన్లు, డిపిఎంలు కేతన్, కళ్యాణ్, సిబ్బంది చంద్రయ్య,విజయలక్ష్మి, మెర్సి,యోగా ఇన్స్టక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# అవినీతి గా మారిన మునిసిపల్,టౌన్ ప్లానింగ్

## ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణాలు



- ఇవి సెల్లారుల షాపింగ్ కంప్లెక్స్ లా
- చోద్యం చూస్తున్న మునిసిపల్
- అవినీతి గా మారిన మునిసిపల్ &టౌన్ ప్లానింగ్
- ఇష్టరాజ్యంగా నిర్మాణాలు
- పట్టించుకోని కింది స్థాయి సిబ్బంది
- ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణాలు

**జనగాం ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :**

జనగాం పట్టణం లో విచ్చలవిడిగా సెల్లర్లు నిర్మించి బిల్డింగ్ యాజమాన్యం లక్షలు లక్షలు సంపాదించుచున్నారు. సెల్లార్లకు పరిమిషన్ లేకున్నా కట్టి షాపింగ్ మలుకు మరియు ఇతరా దుకాణము లకు కిరాయిలకు ఇచ్చి లక్షలు గాడిస్తున్నారు. ఇది మునిసిపల్, టావన్ ప్లానింగ్ అధికారులకు తెలిసి కూడా మామూళ్లకు అలవాటు పడి నిమ్మకు వ్యవరించు చున్నారు. జనగామ లో స్వర్ణ కళామదీర్ లాయిన్ లో సెల్లారులో షాపింగ్ మాల్ పెట్టి ప్రజలను నానా ఇబ్బందికి గురిచేస్తున్నారు. కార్లు మోటార్ సైకిల్స్ పెట్టి దారి లేకుండా చేస్తున్నారు. ప్రజలు ఎన్ని సార్లు మునిసిపల్ అధికారులకు చెప్పిన వాళ్ళు మేము నోటీసులు ఇచ్చినము అని చేతులు దులుపు కుంటున్నారు. కింది స్థాయి సింబంది కూడా మామూళ్లకు ఆశ పడి ఏమిచేయలేక పోతున్నారు. ఇదే అదునుగా చేసుకొని బిల్డింగ్ యాజమాన్యం మరియు కంట్రక్ట్రాలు సెర్లర్లు నిర్మించుచున్నారు.

# డంపింగ్ యార్డ్ లో విషాదం..

- డంపింగ్ యార్డ్ లో విషాదం
- చెత్త తొలగింపు మిషన్లో పడి జీహెచ్ఎంసీ కార్మికుడు మృతి
- కార్మికుడు కర్నూలు జిల్లా వాసి



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** యూసఫ్ గూడా డంపింగ్ యార్డ్ లో విషాదం చోటుచేసుకుంది. చెత్త తొలగిస్తుండగా చెత్త తొలగింపు మిషన్లో పడి జీహెచ్ఎంసీ కార్మికుడు మృతి చెందాడు. ఉదయం చెత్త తొలగించే మిషన్ లోపలికి లాగటంతో మిషన్ లో పడి జీహెచ్ఎంసీ కార్మికుడు కన్నుమూశారు. రామ్ కి యాజమాన్యం నిర్లక్ష్యం చెత్త సేకరణ కార్మికుడు దుర్మరణం చెందాడని కార్మికులు, కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుడు కర్నూలు జిల్లా, దుగ్గలి మండలం, పగిడిరాయి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నాంపల్లిలో అగ్ని ప్రమాదం..

## ఫర్నీచర్ షాపులో చెలరేగిన మంటలు..

- హైదరాబాద్: నాంపల్లిలో అగ్నిప్రమాదం
- ఫర్నీచర్ షాపులో చెలరేగిన మంటలు
- నాలుగు అంతస్తులకు వ్యాపించిన మంటలు
- భవనంలో ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం
- మంటలు ఆర్పుతున్న నాలుగు ఫైరింజన్లు



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :**

హైదరాబాద్‌లోని అత్యంత రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఒక ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్‌లో వ్యాపించిన మంటలు స్థానికంగా కలకలం సృష్టించాయి. ఈ ప్రమాదం కారణంగా నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నుమాయిష్ సందర్శకులకు పోలీసులు, ఎగ్జిబిషన్ సొసైటీ కీలక సూచనలు చేశాయి. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

**అగ్నిప్రమాదం వివరాలిలా..**

నాంపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఒక ఫర్నిచర్ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఫర్నిచర్ తయారీలో ఉపయోగించే కలప, ఫోమ్, పాలిష్ కెమికల్స్ కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. మంటల ధాటికి భారీగా పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. భద్రతా కారణాల దృష్ట్యా ఆ పరిసర ప్రాంతాల్లోని దుకాణాలను అధికారులు మూసివేశారు.

**అధికారుల చర్యలు..**

నాంపల్లి ప్రాంతం సాధారణంగానే రద్దీగా ఉంటుంది. అందులోనూ శనివారం కావడంతో వాహనాల తాకిడి అధికంగా ఉంది. అగ్ని ప్రమాదం కారణంగా నాంపల్లి స్టేషన్ రోడ్డు, మొజాంజాహి మార్కెట్, అబిడ్స్ వైపు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ జామ్ నెలకొంది. వాహనదారులను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించారు. అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌ల కోసం ప్రత్యేక మార్గాన్ని కేటాయించారు.

**నుమాయిష్ సందర్శకులకు సూచనలు..**

ప్రస్తుతం.. హైదరాబాద్‌లో నుమాయిష్(ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్) జరుగుతోంది. శనివారం సెలవు దినం కావడంతో వేలాది మంది ప్రజలు ఎగ్జిబిషన్‌కు వచ్చే అవకాశముంది. అయితే నాంపల్లిలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పోలీసులు కీలక ప్రకటన చేశారు.

**ప్రజల భద్రత కోసం..**

నాంపల్లిలో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని శనివారం నుమాయిష్ పర్యటనను వాయిదా వేసుకోవాలని అధికారులు కోరారు. వీలైనంత వరకు ఈరోజు ఎగ్జిబిషన్‌కు రాకపోవడమే మంచిదని సూచించారు. నాంపల్లి అగ్ని ప్రమాదం వల్ల ఏర్పడిన అసౌకర్యాన్ని ప్రజలు గమనించాలని, అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని, అనవసరంగా రద్దీ ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

**పోలీస్ శాఖ స్పందన..**

హైదరాబాద్ సిటీ పోలీసులు ఘటనా స్థలంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రజల భద్రతే తమ ప్రాధాన్యమని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు బలగాలను మోహరించినట్లు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్టు అధికారులు స్పష్టం చేశారు.

# కేటీఆర్‌వి మతిలేని మాటలు



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** సీఎం రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ మాట్లాడుతున్న భాష సరిగా లేదని, మతి లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు వ్యక్తిగతంగా తాను రిఫరెండంగా భావిస్తున్నానని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు కేటీఆర్ రిఫరెండం అన్నారు. మళ్లీ ఇప్పుడు రిఫరెండం అంటున్నారు. ఇంతకు ముందు జరిగిందే ఈ ఎన్నికల్లో జరుగుతుందన్నారు. ఆనాడు సోయి లేకుండా ఇష్టం వచ్చినట్లు జిల్లాలను ఏర్పాటు చేసి, ఇప్పుడు అగ్నిగుండం చేస్తామని మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో ప్రజామోదంతో జిల్లాలను పునర్వ్యవస్థీకరణ చేస్తామన్నారు. బట్ట కాల్చి మీద వేయడమే ప్రతి పక్ష పార్టీ పని అన్నట్లుగా వ్యవహరిస్తోందన్నారు. తమ రెండేళ్ల పాలనలో ఏ తప్పు జరిగిందని మాట్లాడుతున్నారు. వారి పాలనలో అక్రమాలు జరిగినట్లుగానే ఇప్పుడు కూడా అలాగే జరుగుతున్నాయని భ్రమపడుతున్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వారి వ్యవహార శైలి ఉందన్నారు. అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని చిట్ చాట్‌లో అన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గం రైతులకు శుభవార్త..

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** నిన్నటివరకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా జిల్లా వ్యాప్తంగా యూరియాను బుకింగ్ చేసుకునే వారు..దాని ద్వారా మిర్యాలగూడలో స్థానికంగా ఉన్న రైతులకు ఇబ్బందులు అవుతుండడంతో.. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి తెలియజేయడంతో వెంటనే స్పందించి మిర్యాలగూడ నియోజకవర్గం వరకు



ప్రత్యేక బుకింగ్ యాప్ నీ విడుదల చేయడం జరిగింది. మిర్యాలగూడ నియోజకవర్గ రైతులు అందరూ ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు.

# బార్ కౌన్సిల్ లో ఓటు వేస్తున్నారా

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక 2026 జనవరి 30వ తేదీ శుక్రవారం ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల మధ్య జరుగుతుంది.

**ఓటు వేసే న్యాయవాదులు ఈ నిబంధనలు తప్పనిసరి పాటించాలి..**

1.పోలింగ్ అధికారి బ్యాలెట్ పేపర్, పెన్ను ఇస్తారు. వాటినే ఉపయోగించాలి.

2.బ్యాలెట్ పత్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల పేరు, పక్కన బాక్స్ ఉంటాయి.

3.ఎన్నికల బరిలో ఎంతమంది ఉంటే అంతమంది పేర్లు ఉంటాయి.

4.పోలింగ్ అధికారి ఇచ్చిన పెన్నుతో ONE, TWO, THREE, FOUR, FIVE ...ఇలా ప్రాధాన్య క్రమంలో కేటాయించాలి.

5.ఫస్ట్ ప్రేయారిటీ ఓటుతో పాటు మరొక ఐదుగురు (5) కి ఓటు వేయాలి మిగతా మీ ఇష్టం

6.ఎన్ని ప్రేయారిటీ ఓట్లు వేసినా నంబరింగ్



రాయవరపు భాస్కర్ నాయుడు న్యాయవాది

మాత్రం వరుసగా ఉండాలి ONE, TWO, THREE, FOUR, FIVE ప్రేయారిటీ ఇచ్చి ఆరో ప్రేయారిటీ ఇవ్వకుండా ‘SEVEN ’ ప్రేయారిటీ ఇస్తే.. FIVE ప్రేయారిటీ ఓటు వరకే కౌంట్ అవుతుంది. ఆ తర్వాత దాన్ని పక్కన పెడతారు.

7.రోమన్ అంకెలు కానీ, ఒకటి, రెండు అని తెలుగులో.. వన్, టూ, త్రీ ఫోర్, ఫైవ్.. ఇవన్నీ కాదని.. టిక్ (రైట్ మార్క్) పెట్టటమో చేస్తే.. ఆ ఓటు కూడా చెల్లదు.

8.ఒక ఓటరు FIVE వరకూ ఓటు వేయవచ్చు.. లేదా ఇంకొంత మందికి లేదా అందరికీ ఓటు వేయవచ్చు. అది మన ఇష్టం. ప్రాధాన్య క్రమాన్ని మాత్రం తప్పవద్దు.

9.ఎన్నికల అధికారి సూచించిన దాని ప్రకారమే బ్యాలెట్ పేపర్ను జాగ్రత్తగా మడత పెట్టి బాక్సులో వేయాలి.

19.ఫస్ట్ ప్రేయారిటీ ఓటు (ONE) వేయకుంటే ఆ ఓటును రిజెక్ట్ చేస్తారు. ONE వేయకుండా ,టూ, THREE, FOUR, FIVE వేస్తే ఆ ఓటు చెల్లదు.

11.ఒక క్యాండిడేట్కు ఇచ్చిన నంబర్ మరో క్యాండిడేట్కు ఇవ్వొద్దు. ఒకే నంబర్ ఇద్దరు, ముగ్గురికి వేస్తే ఆ ఓటు చెల్లదు.

12.బాక్స్ లో కేవలం ONE అని మాత్రమే వేయాలి. టిక్, రౌండప్, సంతకం, వేలి ముద్ర, శ మార్క్, పేర్లు, గీతలు, చుక్కలు రాయొద్దు. బ్యాలెట్పై ఏమైనా రాసినట్లు గుర్తిస్తే ఓటును రిజెక్ట్ చేస్తారు.

# చివరి ప్రయత్నంలోను బంగ్లాదేశ్..



బంగ్లాదేశ్ క్రికెటర్ల పరిస్థితి తీవ్రంగా ఆందోళనకరంగా మారింది. బంగ్లా తాత్కాలి క్రీడల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్‌తో సమావేశం అనంతరం జట్టు హోటల్ నుంచి బయటకు వచ్చినప్పుడు వారి ముఖాల్లో నిస్సహాయత, నిరాశ స్పష్టంగా కనిపించాయి. తమ భవిష్యత్తును ప్రభుత్వం, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) ఇప్పటికే నిర్ణయించేశాయని వారికి అర్థమైపోయినట్లుగా తెలుస్తుంది. తాత్కాలిక ప్రభుత్వం, బీసీబీ చివరి నిమిషంలో ఏదైనా అద్భుతం జరుగుతుందనే ఆశ వ్యక్తం చేస్తున్నప్పటికీ, ఐసీసీ మాత్రం బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టీ20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసే ప్రకటనను ఈరోజు ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తుంది.అయితే, ఆసిఫ్ నజ్రుల్‌తో జరిగిన సమావేశంలో తమ అభిప్రాయాలకు గౌరవం ఇస్తారని బంగ్లాదేశ్ క్రికెటర్లు ఆశించారు. కానీ, ఈ భేటీ పూర్తిగా భిన్నంగా కొనసాగిందని సమాచారం. ఆటగాళ్ల సమ్మతి తీసుకోవడం కోసం కాకుండా, ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్న నిర్ణయాన్ని వారికి తెలియజేయడానికే ఈ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. భారత్‌లో జరిగే టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను భద్రతా కారణాలు చూపుతూ శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కోరింది. అయితే, సమావేశంలో ఆటగాళ్లకు కొద్దిసేపు మాట్లాడే అవకాశం ఇచ్చినప్పటికీ, వారి అభిప్రాయాలకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వలేదని తెలుస్తుంది. ఓ సీనియర్ క్రికెటర్ ఆవేదనతో "మనం ఈ వరల్డ్ కప్ ఆడకపోతే నష్టమంతా మన క్రికెట్‌కే.. ఇది మా భవిష్యత్తుకు పెద్ద దెబ్బ అని వ్యాఖ్యానించినట్లు సమాచారం.ఇక, మరో ఆటగాడు మాట్లాడుతూ.. తాత్కాలిక ప్రభుత్వం ముందే నిర్ణయం తీసుకుంది.. మా అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునే పరిస్థితి అక్కడే లేదని ఆరోపించారు. ఇంకొక క్రికెటర్ మాట్లాడుతూ, ఈ సమావేశం తమ సమ్మతి కోసం కాదని, ఇప్పటికే తీసుకున్న నిర్ణయాన్ని మాకు తెలియజేయడానికే పిలిచారని స్పష్టం చేశాడు. మాతో చర్చించకుండా ముందే ప్లాన్ సిద్ధం చేసుకుని వచ్చారు.. ఇది పూర్తిగా ప్రభుత్వ ఆదేశమే.. ఇందులో బీసీబీ చేయగలిగింది ఏమీ లేదు అని వెల్లడించారు. కాగా, చాలామంది బంగ్లాదేశ్ క్రికెటర్లు భారత్‌లోనే టీ20 వరల్డ్ కప్ ఆడాలని కోరుకున్నారని సమాచారం. కానీ ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయానికి బీసీబీ కూడా మౌనంగా ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామం బంగ్లాదేశ్ క్రికెట్‌కు దీర్ఘకాలంలో భారీ నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని క్రీడా వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# ఒకే మ్యాచ్..ఎన్నో రికార్డులు!




రాయ్‌పూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. 209 పరుగుల లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కి దిగిన టీమిండియా.. 15.2 ఓవర్లలోనే ఆటను ముగించింది. అయితే ఈ మ్యాచ్‌లో పలు రికార్డులు నమోదయ్యాయి. అవేంటంటే..

**అత్యంత వేగంగా ఛేజింగ్..**

టీ20 క్రికెట్ చరిత్రలో 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా భారత్ ప్రపంచ రికార్డు సృష్టించింది. 209 పరుగులను మరో 28 బంతులు మిగిలి ఉండగానే టీమిండియా పూర్తి చేసింది. అంతకు ముందు ఈ రికార్డు పాకిస్తాన్ పేరిట ఉండేది.

**ఇషాన్ 'ఫాస్టెస్ట్' ఫిఫ్టీ**

సుదీర్ఘ కాలం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేసిన ఇషాన్ కిషన్.. రెండో టీ20లో విధ్వంసం సృష్టించాడు. కేవలం 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి.. న్యూజిలాండ్‌పై వేగవంతమైన టీ20 అర్ధశతకాన్ని సాధించిన భారత బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. కాగా ఇషాన్ మొత్తం 32 బంతుల్లోనే 76 పరుగులు చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు.

**సూర్య ఆన్ 'ఫామ్'**

కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ఈ మ్యాచ్‌తో మంచి కమ్ బ్యాక్ ఇచ్చాడు. గత కొంత కాలంతో ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న స్కై.. 463 రోజుల తర్వాత టీ20ల్లో హాఫ్ సెంచరీ బాదాడు. ఓపెనర్లు త్వరగా పెవిలియన్ చేరినప్పటికీ.. సూర్య కెప్టెన్ నాక్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

**100వ హోం మ్యాచ్..**

భారత గడ్డపై టీమిండియా ఆడిన 100వ టీ20 మ్యాచ్ ఇది. రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ మైలురాయి మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన టీమిండియా.. తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

**అగ్రస్థానంలో ఆసీస్..**

మరోవైపు 200కి పైగా లక్ష్యాన్ని భారత్ విజయవంతంగా ఛేదించడం ఇది ఆరో సారి. ఈ జాబితాలో ఆస్ట్రేలియా(7 సార్లు) అగ్రస్థానంలో ఉంది.

# సర్ఫరాజ్ ఖాన్ డబుల్ సెంచరీ



దేశవాళీ స్టార్ సర్ఫరాజ్ ఖాన్ (227) డబుల్ సెంచరీతో అదరగొట్టడంతో ముంబై జట్టు ఏకంగా 560 పరుగులు చేసింది. సువేద్ పార్కర్ (75) కూడా సత్తా చాటడంతో హైదరాబాద్‌తో ఇక్కడ జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో ముంబై భారీస్కోరు సాధించగలిగింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగి న హైదరాబాద్ జట్టులో రాహుల్ (82 బ్యాటింగ్), హిమతేజ (40 బ్యాటింగ్) రాణించారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు అభేద్యంగా 100 పరుగులు జోడించడంతో శుక్రవారం ఆఖరికి ఆతిథ్య జట్టు 138/2 స్కోరుతో దీటుగా బదులిస్తోంది. రక్షణ్ 4, రోహిత్ 2 వికెట్లు పడగొట్టారు.


# విజయానికి కారణమైన ఇషాన్ కిషన్‌పై కెప్టెన్ ఫైర్..



న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ మరోసారి దూకుడును ప్రదర్శించింది. రెండో టీ20లో ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో భారత్ కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత విజయం వెనుక ప్రధాన కారణం ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ మెరుపు బ్యాటింగ్. 209 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్ ఆరంభంలోనే చతికిలపడింది. 6 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. పరిస్థితి కాస్త కష్టంగా మారింది. కానీ ఇషాన్ కిషన్ ఏ మాత్రం భయపడలేదు. పవర్‌ప్లేలోనే చితక బాదాడు. 6/2 నుంచి పవర్‌ప్లే ముగిసే సరికి స్కోరు 60కి పైగా వెళ్లింది.కాగా.. ఈ మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఇషాన్ కిషన్‌పై తనకు కోపం వచ్చిందని వెల్లడించాడు. "ఇషాన్ మధ్యాహ్నం లంచ్‌లో ఏమి తిన్నాడో తెలియదు. కానీ ఆరు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత అలా బ్యాటింగ్ చేయడం నేను ఎప్పుడూ చూడలేదు. అదే మన బ్యాట్స్‌మన్‌ల నుంచి కావాల్సింది. నాకు ఇషాన్ కిషన్‌పై నాకు కోపం వచ్చింది. పవర్‌ప్లేలో నాకు స్ట్రైక్ ఇవ్వకపోవడంతో కాస్త కోప్పడ్డాను." అంటూ సరదాగా చెప్పాడు. మరోవైపు ఓటమి తర్వాత న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ మాట్లాడుతూ.. భారత బ్యాటింగ్ చాలా అద్భుతంగా ఉందని అంగీకరించాడు. "ఇలాంటి జట్టుతో ఆడితే 300 పరుగులు కూడా సరిపోకపోవచ్చు. భారత్ మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడింది. మాకు ఇది మంచి పాఠం. వరల్డ్ కప్‌కు ముందు ఇలాంటి మ్యాచ్‌లు టీమ్‌ను సిద్ధం చేస్తాయి" అని చెప్పాడు.

## బిజినెస్

# ఇదొక భారీ విజయం..




రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్ పై అమెరికా అదనపు పన్ను విధించిన విషయం తెలిసిందే. ఈ పన్ను నుంచి త్వరలోనే భారత్ కు ఉపశమనం కలిగే అవకాశం ఉన్నట్లుగా అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హింటిచ్చారు. ప్రస్తుతం భారత్ రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. గతంలో రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడంతో అదనంగా 25 శాతం టారిఫ్ విధించడంతో.. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వస్తువులపై 50 శాతం పన్నులు అమలవుతున్నాయి. ఇప్పుడు చమురు కొనుగోళ్లు తగ్గించుకోవడంతో.. త్వరలోనే 25 శాతం పన్నులు తగ్గించే ఛాన్స్ ఉన్నట్లు స్కాట్ అభిప్రాయపడ్డారు. ఇదొక భారీ విజయమని పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న దేశాలపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో భారత్‌పై మొత్తం 50 శాతం వరకు టారిఫ్‌లు ఇప్పటికీ అమల్లో ఉన్నాయి. 2025 ఆగస్టులో ట్రంప్ భారత దిగుమతులపై టారిఫ్‌లను రెట్టింపు చేసి 50 శాతానికి పెంచారు.



# గ్యాస్ సిలిండర్ ధరలు ఎలా ఉన్నాయంటే?

దేశవ్యాప్తంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ గ్యాస్ సిలిండర్ ధరలు అంతర్జాతీయ ముడి చమురు ధరలపై ఆధారపడి ఉంటాయి. ఈ ధరలను ప్రతి నెల ఒకటో తేదీన సవరిస్తుంటారు. ఇదిలా ఉంటే.. నూతన సంవత్సరంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ చమురు మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. 19 కిలోల కమర్షియల్ LPG సిలిండర్ ధరను రూ.111 పెంచాయి. ఈ పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ.1691.50కి చేరుకుంది.అయితే, గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో మాత్రం ఆయిల్ కంపెనీలు ఎటువంటి మార్పు చేయలేదు. ఈ తరుణంలో ఇతర నగరాలతో పోల్చి చూస్తే వరంగల్‌లోనే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు అత్యధికంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ కన్నా కూడా వరంగల్, హైదరాబాద్‌లోనే గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఈ తరుణంలో ఇవాళ(జనవరి 24) రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో గ్యాస్ సిలిండర్ ధరలు ఏ విధంగా ఉన్నాయో చూద్దాం.

# అదానీ సామ్రాజ్యానికి అమెరికా సెగ..



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎఫెక్ట్‌తో ఇప్పటికే భారత స్టాక్ మార్కెట్ కుదుపులకు గురైంది. తాజాగా అమెరికా నుంచి వచ్చిన మరో వార్త అదానీ గ్రూప్‌లో ఒక్కరోజులో రూ.1.4 లక్షల కోట్ల సంపదను ఆవిరి చేసింది. ఈ రోజు అదానీ గ్రూప్ షేర్లు భారీగా అమ్ముడయ్యాయి. అదానీ గ్రూప్ సీనియర్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి యుఎస్ మార్కెట్ నియంత్రణ సంస్థ, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ కోర్టు అనుమతి కోరుతోంది. ఈ వార్త గ్రూప్ షేర్లపై ఒత్తిడికి దారితీసింది, దీంతో అదానీ కంపెనీకి సుమారు రూ.1.4 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది.బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలపై లీగల్ నోటీసులు అందించడానికి అనుమతి కోరుతూ SEC ఖూ జిల్లా న్యాయమూర్తిని సంప్రదించింది. ఈ వారం ప్రారంభంలో న్యూయార్క్‌లోని బ్రూక్లిన్‌లో ఖూ న్యాయమూర్తి నికోలస్ గరౌఫిస్ ముందు ఈ దరఖాస్తు దాఖలు చేశారు. సాధారణ మార్గాల ద్వారా ఈ నోటీసు అందజేయలేకపోతే, ఇతర చట్టపరమైన మార్గాల ద్వారా గౌతమ్, సాగర్ అదానీలకు ఈ విషయాన్ని తెలియజేయడానికి అనుమతి కోరుతున్నట్లు SEC కోర్టుకు తెలిపింది. సాధారణ మార్గాల ద్వారా సమన్లు అందజేయడానికి గతంలో చాలాసార్లు ప్రయత్నించామని, కానీ ప్రతిసారీ విఫలమైందని ూజుజ పేర్కొంది. భారత ప్రభుత్వం నుంచి పదే పదే సహాయం కోరినప్పటికీ ఇప్పటివరకు అది విఫలమైందని SEC కోర్టుకు తెలియజేసిందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. అందకని రెండు పార్టీలకు చట్టబద్ధంగా అధికారిక నోటిఫికేషన్‌ను అనుమతించే పద్ధతిని అనుసరించడానికి ఖూ నియంత్రణ సంస్థ ఇప్పుడు కోర్టు అనుమతిని కోరాలని భావిస్తోంది. ఈ మొత్తం వ్యవహారం పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. దీంతో శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో అనేక అదానీ గ్రూప్ స్టాక్‌లు తీవ్ర క్షీణతను చవిచూశాయి. ఈ రోజు మార్కెట్‌లో దాదాపు అన్ని అదానీ గ్రూప్ స్టాక్‌లు భారీ అమ్మకాలను చూశాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ అత్యధికంగా 7.7% తగ్గి, ఇంట్రాడే కనిష్ట స్థాయి రూ.835కి చేరుకుంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ రెండూ కూడా 5.7% తగ్గి వరుసగా రూ.1,968.20, రూ.872.10 కనిష్ట స్థాయిలను తాకాయి. అదానీ పోర్ట్స్ 4.5% తగ్గి రూ.1,351కి చేరుకోగా, అదానీ టోటల్ గ్యాస్ 4.1% తగ్గి రూ.525.60కి చేరుకుంది. అదానీ పవర్ కూడా 3% తగ్గి రూ.136.85 కనిష్ట స్థాయికి చేరుకుంది. సిమెంట్ స్టాక్స్ కూడా ఒత్తిడిలోకి వచ్చాయి. అంబుజా సిమెంట్స్ 2.5% , ACC 1.4% పడిపోయాయి.

**అదానీ గ్రూప్ వర్సెస్ SEC..**

గౌతమ్, సాగర్ అదానీలకు ఇమెయిల్ ద్వారా, అమెరికాలోని వారి న్యాయవాదుల ద్వారా లీగల్ నోటీసులు అందజేయడానికి SEC US ఫెడరల్ కోర్టు నుంచి అనుమతి కోరింది. US చట్టం ప్రకారం.. సాధారణంగా వ్యక్తికి నేరుగా సమన్లు అందజేయవలసి ఉంటుంది. అయితే భారతదేశంలోని అధికారిక ప్రభుత్వ మార్గాల ద్వారా నోటీసులు అందజేయడంలో పదేపదే ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు SEC చెబుతోంది. నియంత్రణ సంస్థ ప్రకారం.. గత 14 నెలల్లో రెండుసార్లు భారత న్యాయ, న్యాయ మంత్రిత్వ శాఖ నుంచి SEC సహాయం కోరింది, కానీ రెండు అభ్యర్థనలు తిరస్కరించబడినట్లు SEC పేర్కొంది. గౌతమ్, సాగర్ అదానీలకు ఈ విషయం తెలుసు కాబట్టి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారికి నోటీసు ఇవ్వడం సముచితమని SEC కోర్టుకు తెలిపింది.


**అసలు ఏం జరిగిందంటే..**

ఈ కేసు 2020-2024 మధ్య సౌర ప్రాజెక్టుల కాంట్రాక్టులను పొందేందుకు అదానీ గ్రూప్ మొత్తం ఖ250 మిలియన్లకు పైగా లంచం చెల్లించారని నవంబర్ 20, 2024 నాటి ఆరోపణలకు సంబంధించినది. ఖూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ క్రిమినల్ దర్యాప్తు నిర్వహిస్తుండగా, ూజుజ గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, అదానీ గ్రీన్ ఎనర్జీ మాజీ CEO వినీత్ జైన్‌లపై సివిల్ కేసును కొనసాగిస్తోంది.

# తగ్గేదే లే అంటున్న బంగారం..



బంగారం, వెండి ధరలు రోజురోజుకూ పెరుగుతూ.. కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఊహించని రీతిలో పెరుగుతున్న ధరలు చూసి.. సామాన్యుడు భవిష్యత్తులో వాటిని కొనడమే కష్టమన్న ఆలోచనకు వస్తున్నాడు. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు తోడు.. వెండి, బంగారానికి పెరుగుతున్న డిమాండ్, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు వాటి ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయని నిపుణులు ఇప్పటికే వెల్లడించారు. కొద్దిరోజుల్లో మూఢం ముగిసి మళ్లీ పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవ్వనుండగా.. తప్పనిసరి పరిస్థితుల్లో బంగారం కొనేందుకు అప్పులు చేయకతప్పడం లేదని కొందరు వాపోతున్నారు.తాజాగా బంగారం ధర మరోసారి పెరిగింది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1470 పెరిగి రూ. 1,58,620కు చేరింది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1350 పెరిగి రూ.1,45,400కి చేరింది. 18 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1110 పెరిగి రూ.1,18,970గా ఉంది. ఈరోజు (శనివారం) వెండి ధర కాస్త శాంతించింది. కిలో వెండిపై కేవలం రూ.100 పెరిగింది. ప్రస్తుతం కేజీ వెండి ధర రూ. 3,60,100గా ఉంది. హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో దాదాపు ఇవే ధరలు ఉండనున్నాయి. మున్ముందు పెళ్లిళ్లు, శుభకార్యాలు ఉన్నవారు బంగారం ఇప్పుడు కొనుగోలు చేయడమే మంచిదని, భవిష్యత్తులో ధర మరింత పెరిగే అవకాశాలు బలంగా ఉన్నాయని నిపుణులు చెప్తున్నారు.



# ఐఫోన్ 18 ప్రో వివరాలు లీక్..

మన ఇండియన్ మార్కెట్లో మొబైల్స్ కు ఉన్న గిరాకీ ఏ వస్తువులకు లేదు. ప్రతి వ్యక్తి రెండు లేదా అంతకంటే ఎక్కువ మొబైల్స్ వాడుతున్నారు. ఆఫీస్ కోసం ఒక ఫోను... పర్సనల్ కోసం మరో ఫోన్ వాడేస్తున్నారు. దానికి తగ్గట్టుగానే కంపెనీలు రకరకాల మొబైల్స్ తీసుకువస్తున్నాయి. అంతేకాదు, ఇప్పుడు ఆఫీస్ బాయ్ కూడా ఐఫోన్ వాడేస్తున్నాడు. ఐఫోన్ ఉంటేనే మనిషి బతుకుతాడు అన్న రేంజ్ లో పరిస్థితి తయారయింది.అయితే ఇలాంటి నేపథ్యంలోనే ఐఫోన్ కు సంబంధించిన మరో కొత్త ఫోన్ వివరాలు వైరల్ గా మారాయి. ఐఫోన్ 18 ప్రో మొబైల్ ( iPhone 18 Pro ) వివరాల కోసం చాలామంది ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఫోన్ వివరాలు తాజాగా లీక్ అయినట్లు తెలుస్తోంది. ఐఫోన్ 18 ప్రో, ప్రో మాక్స్ డైనమిక్ ఐలాండ్ తో కాకుండా అండర్ డిస్ ప్లే ఏరియాతో రాబోతున్నట్లు సమాచారం.ఇక కొత్తగా 2ఎన్ఎం టెక్నాలజీతో తయారైనూూ 20 ప్రో చిప్ తో పాటు కెమెరాలు మెకానికల్ ఐరిస్ లాంటి ఫీచర్లు కూడా ఉండబోతున్నట్లు సమాచారం. ఇండియాలో ఈ ఏడాది సెప్టెంబర్ మాసంలో ఈ మొబైల్ లాంచ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐఫోన్ 18 ప్రో మొబైల్ ద్వారా రూ. 1,34,900 రూపాయలుగా ఉండే ఛాన్స్ ఉంది. ప్రో మాక్స్ మొబైల్ ధర రూ.1,49, 900 రూపాయలుగా ఉండే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.




# విడుదలకు సిద్ధమైన అనుపమ

టాలీవుడ్ క్యూట్ సెన్సేషన్ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉంది. ఇటీవల 'డ్రాగన్', 'జెఎస్కే' వంటి చిత్రాలతో విజయాలను అందుకున్న ఈ బ్యూటీ, ఇప్పుడు మరో ప్రయోగాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అనుపమ ప్రధాన పాత్రలో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'లాక్ డౌన్' విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం జనవరి 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. గత ఏడాదిలోనే షూటింగ్ పూర్తి చేసుకున్నప్పటికీ, పలు సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీ, ఎట్టకేలకు ఈ నెలాఖరున ఆడియన్స్‌ను పలకరించబోతోంది. ఏఆర్ జీవా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో చార్లీ, ప్రియా వెంకట్, లివింగ్‌స్టన్, నిరోషా వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. గత ఏడాది వచ్చిన లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'పరదా' బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది, అందుకే ఈ 'లాక్ డౌన్' సినిమాపై అనుపమ భారీ ఆశలే పెట్టుకుంది. ఒక గదిలో చిక్కుకున్న యువతి ఎదుర్కొన్న ఉత్కంఠభరితమైన పరిణామాల నేపథ్యంలో ఈ థ్రిల్లర్ సాగనుంది. అనుపమ నటన ఈ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక వరుస హిట్లతో దూసుకుపోతున్న అనుపమ ఖాతాలో ఈ సినిమా మరో విజయాన్ని అందిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ మూవీ ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.




# తాప్సీ సినిమా సంచలనం

బ్యూటిఫుల్ తాప్సీ కథల ఎంపికలో మరింత ఆచూతూచి వ్యవహరిస్తోంది. తాజాగా తన కొత్త ప్రాజెక్ట్ 'అస్సీ'కి సంబంధించిన అప్డేట్ ఇచ్చింది. అనుభవ్ సిన్హా డైరెక్షన్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ముగ్గురు అబ్బాయిలు ఓ అమ్మాయి వెంటపడి పరుగెడుతున్న మోషన్ పోస్టర్.. రక్తంతో నిండిన తాప్సీ ముఖం.. సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్ పెంచేస్తోంది. భారతదేశంలో సగటున రోజుకు 80 లైంగిక వేధింపులు, రేప్‌లు జరుగుతున్నాయనేది మూవీ మెయిన్ థీమ్‌గా కనిపిస్తుండగా.. హార్ట్ హిట్టింగ్ కోర్ట్ రూమ్ డ్రామా, ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఉండబోతుంది మూవీ. కాగా ఇందులో తాప్సీ లాయర్‌గా కనిపించబోతుండటం విశేషం. కాగా ఈ సినిమా ఓ అమ్మాయి రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడం, దాని పరిణామాల గురించి సూచిస్తుంది. 'సమాజం మరిచిపోతుంది.. క్షమిస్తుంది.. కానీ ఈ సారి కాదు' అంటూ వదిలిన మోషన్ పోస్టర్ అనుభవ్ సిన్హా స్టైల్‌లో మరో సామాజిక లోపాన్ని ఎత్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది.

# టాలీవుడ్‌లోనే ఫస్ట్ టైమ్..



మ్యాచో స్టార్ టి గోపీచంద్, విజనరీ దర్శకుడు సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్న హిస్టారికల్ మూవీ చగోపీచంద్33 తో రాబోతున్నారు. పవన్ కుమార్ ప్రజెంట్స్ చేస్తున్న ఈ చిత్రం గోపీచంద్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రాలలో ఒకటిగా రూపొందుతోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో చిత్ర బృందం భారీ, హై ఇంటెన్సిటీ క్లైమాక్స్ సీక్వెన్స్ ని షూటింగ్‌ను ప్రారంభించింది. రాత్రిపూట చిత్రీకరించే క్లైమాక్స్ కోసం ప్రత్యేకంగా ఒక భారీ సెట్‌ను నిర్మించారు. దీనిని 25 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో పూర్తి చేయబోతున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ క్లైమాక్స్ టాలీవుడ్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, స్కేల్, ఎగ్జిక్యూషన్ పరంగా ఫస్ట్-ఆఫ్-ఇట్స్-కైండ్‌గా ఉండబోతుంది. ప్రేక్షకులకు మరచిపోలేని అనుభూతిని అందించనుంది. ఇప్పటికే విడుదలైన గోపీచంద్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్, గ్లింప్స్‌లో, పొడవైన జుట్టు, రగ్డ్ గడ్డం, వారియర్ గెటప్‌లో కనిపించడం భారీ అంచనాలను పెంచింది. ఇన్నోవేటివ్ కథనాలు, టెక్నికల్ ఫినెస్‌కు పేరుగాంచిన సంకల్ప్ రెడ్డి, భారత చరిత్రలో వెలుగులోకి రాని ఒక శక్తివంతమైన అధ్యాయాన్ని తెరపై ఆవిష్కరించబోతున్నారు. సినిమా విజువల్ వండర్ గా ఉండబోతోంది. గోపీచంద్ ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమాకు టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్, అనుదీప్ దేవ్ సంగీత అందిస్తున్నారు.




# 'విశ్వంభర' నుంచి బిగ్ ట్రీట్..

మెగాస్టార్ చిరంజీవి అంటేనే రికార్డుల రారాజు అని అంతా చర్చించుకుంటున్నారు. సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించిన చిరు, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'విశ్వంభర' తో ప్రేక్షకులను ఒక అద్భుతమైన ఫాంటసీ లోకంలోకి తీసుకెళ్లబోతున్నారు. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈమూవీ, అనౌన్స్‌మెంట్ నుంచే టాలీవుడ్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. అయితే 'విశ్వంభర' ఇప్పటికే థియేటర్లలోకి రావాల్సి ఉండగా.. వాయిదా పడింది. గతంలో వచ్చిన గ్రాఫిక్స్ సినిమాల కంటే భిన్నంగా, హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఈక్రమంలో.. తాజాగా, ఈ చిత్రానికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. త్వరలోనే సినిమా నుంచి ఒక సాలిడ్ వీడియో టీజర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ టీజర్ కేవలం గ్లింప్స్ లాగా కాకుండా, మూవీలో ఉ ండబోయే భారీ ప్రపంచాన్ని, చిరంజీవి పవర్‌ఫుల్ గెటప్‌ను, అబ్బురపరిచే విజువల్స్‌తో చూపించబోతున్నారట. కాగా.. ఈ సినిమాలో చిరంజీవి సరసన స్టార్ బ్యూటీ త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఆషికా రంగనాథ్ కీలక పాత్రలో కనిపించనుంది. వీరిద్దరు చాలాకాలం తర్వాత స్క్రీన్ మీద కనిపించబోతుండటం విశేషం. ఇక ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటంతో, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరో లెవల్‌లో ఉండబోతోందని తెలుస్తోంది.




# ఓటీటీ డేట్ ఫిక్స్ చేసుకున్న రోషన్

టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో రోషన్ మేక ప్రధాన పాత్రలో నటించిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' . 'పెళ్లి సందడి' సినిమాతో మెప్పించిన రోషన్, ఈసారి ఒక సీరియస్ అండ్ ఇన్‌స్పైరింగ్ కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, థియేటర్లలో విడుదలైనప్పుడు విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద డీసెంట్ వసూళ్లను సాధించింది. ఈ సినిమాలో రోషన్ సరసన మలయాళ బ్యూటీ అనశ్వర రాజన్ హీరోయిన్‌గా నటించగా, మెలోడీ బ్రహ్మ మిక్కీ జే మేయర్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఇక థియేటర్లలో ఈ చిత్రాన్ని మిస్ అయిన ప్రేక్షకులు గత కొద్దిరోజులుగా దీని ఓటీటీ విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం, 'ఛాంపియన్' సినిమా డిజిటల్ హక్కులను దిగ్గజ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు దక్కించుకోగా.. ఈ సినిమా జనవరి 29, 2026 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ స్పోర్ట్స్ డ్రామాను హిందీ మినహా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అందుబాటులోకి తెస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా కన్ఫర్మ్ చేశారు. ఒక యంగ్ బాక్సర్ తన లక్ష్యం కోసం చేసే పోరాటాన్ని, పీరియాడిక్ నేపథ్యంలో ఎంతో భావోద్వేగంగా ఈ సినిమాలో చూపించారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ సినిమాలను ఇష్టపడే వారికి, అలాగే ఒక మంచి ఎమోషనల్ పీరియాడిక్ డ్రామా చూడాలనుకునే వారికి 'ఛాంపియన్' ఓటీటీలో ఒక బెస్ట్ ఛాయిస్ కానుంది



# బాలయ్య 'మాస్' గర్జన..

నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ వద్ద మాస్ జాతర మొదలైనట్లే. 'వీరసింహా రెడ్డి' వంటి భారీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న 111వ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే, ఈ సినిమా షూటింగ్ విషయంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న సస్పెన్స్‌కు ఇప్పుడు తెరపడింది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను సుమారు రూ.170 కోట్ల భారీ బడ్జెట్‌తో ఒక చారిత్రక (పీరియాడికల్) నేపథ్యం ఉన్న కథతో చేయాలనుకున్నారు. కానీ, ప్రస్తుతం మారిన మార్కెట్ పరిస్థితులు, బడ్జెట్ లెక్కల దృష్ట్యా ఆ కథను పక్కన పెట్టి, బాలయ్య ఇమేజ్‌కు సరిపోయే పక్కా మాస్ యాక్షన్ కథను గోపీచంద్ సిద్ధం చేశారు. ఇటీవలే దర్శకుడు వినిపించిన ఈ కొత్త కథకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, వచ్చే మార్చి నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'వృద్ధి సినిమాస్' ధృవీకరించింది. తొలి షెడ్యూల్‌లోనే బాలయ్య మార్క్ అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇక హీరోయిన్ విషయానికి వస్తే, పాత కథ ప్రకారం నయనతారను ఎంపిక చేసినప్పటికీ, ఇప్పుడు కథ మారడంతో ఆమెనే కొనసాగిస్తారా లేక కొత్త హీరోయిన్‌ను తీసుకుంటారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. ఏదేమైనా, బాలయ్య మార్క్ పవర్‌ఫుల్ డైలాగులు, గోపీచంద్ టేకింగ్ కలిసి మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.




# మా స్వేచ్ఛను కోల్పోతున్నాం..

దేశంలో బీఫ్ అమ్మకాలు, పోర్న్ వీడియోల మీద బ్యాన్ విధించడంపై బాలీవుడ్ నటి కియారా అద్వానీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కైరా గతంలోనే ఈ వ్యాఖ్యలు చేయగా దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఓ ఈవెంట్ లో పాల్గొన్న కియారా అద్వానీ మొదట బీఫ్, ఇప్పుడు పోర్న్ ను బ్యాన్ చేయడం బాధాకరం అని వ్యాఖ్యానించారు. తరవాత దేన్ని బ్యాన్ చేస్తారో ఎవరికీ తెలియదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 69ఏళ్లు గడిచినా మిలియన్ల కొద్ది స్వతంత్ర్యాన్ని పొందలేకపోతున్నారని చెప్పారు. తన దృష్టిలో ఫ్రీడమ్ అంటే తను చేయాలనుకునే, తను ప్రేమించే ప్రతి పని చేయడమే అని చెప్పారు. తాను అలాంటి ఫ్రీడమ్ లోనే పెరిగానని చెప్పారు. అంతే కాకుండా ఆ ఫ్రీడమ్ ను ప్రతిఒక్కరూ సరైన మార్గంలో వాడుకోవాలని అన్నారు. కియారా చేసిన వ్యాఖ్యలపై గతంలోనే విమర్శలు వచ్చాయి. భారతదేశం సంప్రదాయ దేశం అని ఇక్కడ అలాంటివి కుదరవని మంచి కోసం మాట్లాడాలి కానీ చెడు కోసం స్వేచ్ఛ లేదని చెప్పడం ఏంటి అంటూ పలువురు మండిపడ్డారు. కాగా ఇప్పుడు నెటిజన్లు మరోసారి ఈ వీడియోను వైరల్ చేస్తున్నారు.




# 'ఆ వీరుడిని నేనే'...

మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో సంగీత్ శోభన్.. మొదటిసారి తను సోలో హీరోగా వెండి తెరపైకి రాబోతున్న చిత్రం 'రాకాస'. ఈ సినిమాకి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో జాతీయ స్థాయిలో నిర్మాతగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్న సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ నిహారిక కొణిదెల త న పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యాన ర్ పై ఉమేష్ కుమార్ బ న్సాల్ తో క లిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ స మ ర్పిస్తున్నారు. ఏప్రిల్ 3న ఈ మూవీని విడుదల చేయబోతోన్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజాగా 'రాకాస' గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్.'యుగయుగాలుగా ప్రతీ కథలో ఒక సమస్య.. ఆ సమస్యను ఛేదించడానికి ఓ వీరుడు పుడతాడు.. ఆ వీరుడు ఎవరో అని తెలిసేలోపే నిశ్శబ్దంగా పని ముగిస్తాడు.. ఈ కథలో ఆ వీరుడు నేనే' అంటూ ఓ రేంజ్ లెవెల్ ఎలివేషన్ ఇస్తూ ఈ గ్లింప్స్ సాగింది. అయితే ఆ తరువాత ఒక్కసారిగా అది కామెడీ టర్న తీసుకోవడం ముగిసింది. ఈ గ్లింప్స్ లో సంగీత్ శోభన్ తన కామెడీ టైమింగ్ తో మెప్పించాడు. ఈ చిత్రానికి ప్రధాన బలం కామెడీ అని తాజాగా రిలీజ్ అయిన గ్లింప్స్ చెబుతోంది. కామెడీతో పాటుగా ఓ కొత్త పాయింట్ ను, కొత్తదనాన్ని చూపించేలా మేకర్స్ ట్రై చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ చిత్రంలో సంగీత్ శోభ న్ , న య న్ సారిక , వెన్నెల కిషోర్ , బ్రహ్మాజీ, త నికెళ్ల భ ర ణి, ఆశిష్ విద్యార్థి, తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తాజాగా రిలీజ్ అయిన గ్లింప్స్ ఈ చిత్రంపై మరిన్ని అంచనాలను పెంచుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.




# గ్రాండ్ సెలబ్రేషన్స్ కి టైమ్

మెగాస్టార్ చిరంజీవి ఈ సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్' మూవీతో థియేటర్లలో మామూలు రచ్చ చేయలేదు. ఆయన కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ పర్ఫార్మెన్స్‌తో వచ్చిన ఈ సినిమా, ఇప్పుడు రీజనల్ సినిమా రికార్డులన్నీ తిరగరాసి 'ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్'గా నిలిచింది. పాత రికార్డులను తుడిచేస్తూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఈ సినిమాలో మెగాస్టార్ మేనరిజమ్స్, యాక్షన్, ఎమోషన్స్ చూసి అభిమానులు పూనకాలతో ఊగిపోతున్నారు. మొత్తానికి ఈ సంక్రాంతికి అసలైన 'మెగా బ్లాక్‌బస్టర్' అంటే ఇదే అని అందరితో అనిపించుకున్నారు మన శంకర వరప్రసాద్ గారు. అయితేఇంతటి భారీ విజయాన్ని అందించిన ప్రేక్షకులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ చిత్ర యూనిట్ రేపు ఒక గ్రాండ్ సెలబ్రేషన్‌ను ప్లాన్ చేసింది. జనవరి 25వ తేదీ (రేపు) సాయంత్రం 5 గంటల నుండి ఈ వేడుకలు అట్టహాసంగా మొదలుకానున్నాయి. మెగాస్టార్‌ను నేరుగా చూసేందుకు, ఈ విజయాన్ని ఆయనతో కలిసి పంచుకోవడానికి ఫ్యాన్స్ భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. ఇండస్ట్రీ మొత్తం ఈ మెగా ఈవెంట్ వైపే చూస్తోంది. రేపు సాయంత్రం మెగా మానియాతో స్టేజ్ మొత్తం దద్దరిల్లిపోవడం గ్యారెంటీ!

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**